జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 168 విశాఖపట్నం | శుక్రవారం 17 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

### ప్రధాని మోదీ చేతుల మీదగా ప్రారంభమైన

# ఆదిమహోత్సవ్

### స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండాకు నివాళులు








ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో 'ఆది మహోత్సవ్' ప్రారంభించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మోదీ మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో 'ఆది మహోత్సవ్'ప్రారంభించారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో మెగా నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ "ఆది మహోత్సవ్"ను ప్రారంభించిన ప్రధాని గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో 'ఆది మహోత్సవ్'ప్రారంభించారు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో మెగా నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ "ఆది మహోత్సవ్"ను ప్రారంభించిన ప్రధాని గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆది మహోత్సవ్ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు కేంద్ర గిరిజనశాఖా మంత్రి అర్జున్ ముండా పాల్గొన్నారు. అనంతరం మోదీ మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఏర్పాటు చేసిన గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించారు.గిరిజన సంక్షేమం కోసం ఇంతకు ముందు ఎన్నడూ ఇంతలా ప్రయత్నాలు జరగలేదని ప్రధాని మోదీ అన్నారు. నేను దేశాధినేతలను కలిసినప్పుడు, మీ గర్వించదగిన సంప్రదాయాన్ని, బహుమతులను వారికి అందజేస్తాను. వాతావరణ మార్పులు, భూతాపం వంటి సవాళ్లకు మీకు పరిష్కారం కావాలంటే, మన గిరిజనుల జీవన సంప్రదాయాన్ని చూడండి... మీకు మార్గం దొరుకుతుందని ఈ రోజు భారతదేశం ప్రపంచానికి చెబుతోందని సూచించారు ప్రధాని మోదీ. ఢిల్లీ, హర్యానా, యూపీ, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఇక్కడికి వచ్చి గిరిజనుల ఉత్సాహాన్ని పెంచాలని విజ్ఞప్తి చేస్తానని ప్రధాని అన్నారు. తాను గుజరాత్ సీఎం అయ్యాక గిరిజన ప్రాంతాల్లో సైన్స్ విద్యపై దృష్టి పెట్టడం లేదని గ్రహించానని.. తాను దానిపై దృష్టి పెట్టినట్లుగా గుర్తు చేసుకున్నారు.

### ప్రతి కుటుంబానికీ న్యాయం చేసేందుకే


# సాధికార సారథుల వ్యవస్థ

### మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



జగ్గంపేట: ప్రజాపాలన ప్రతినిధి: టిడిపిలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. ప్రతి 30 కుటుంబాలకు సాధికార సారథులను నియమిస్తామని చెప్పారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు.. జగ్గంపేటలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు న్యాయం చేయలేకపోయామని.. ఈసారి అలా జరగకుండా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్‌ఛార్జ్‌లందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా వీళ్లు పనిచేస్తారని వివరించారు. సాధికార సారథులుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందని చెప్పారు. ప్రతి కుటుంబానికీ న్యాయం చేసేందుకు ఈ విభాగం పనిచేస్తుందని చంద్రబాబు తెలిపారు.

# టిడిపిలో చేరనున్న కన్నా..?



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: బిజెపికి రాజీనామా చేసిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ టిడిపిలో చేరనున్నారు. ఈ నెల 23 లేదా 24 తేదీల్లో ఆయన టిడిపిలో చేరతారని సమాచారం. పదిరోజుల క్రితం హైదరాబాద్ లో టిడిపి నేతలతో కన్నా సమావేశమైనట్లు తెలుస్తోంది. అయితే, రెండురోజుల్లో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని కన్నాతెలిపారు.

**బీజేపీకి కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా..**

బీజేపీ సీనియర్ నేత, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు. గురువారం గుంటూరులోని తన నివాసంలో ముఖ్య అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో తన రాజీనామాను ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు తన రాజీనామా లేఖను ఫాక్స్ ద్వారా పంపించినట్టు తెలిపారు. 2014లో మోడీ నాయకత్వంపై ఆకర్షితుడినై బీజేపీలోకి వచ్చానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలో పరిణామాలు కలచివేస్తున్నాయన్నారు. సోము వీర్రాజు అధ్యక్షుడైన తర్వాత పార్టీ పరిస్థితులు మారాయి. పార్టీలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కేవలం సోము వీర్రాజు వల్లే బీజేపీకి రాజీనామా చేస్తున్నానంటూ తెలిపారు. పార్టీలో చర్చించకుండా ఎంపీ జీవీఎల్ సొంతంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.



## త్రిపురలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు..

### 81.10 శాతం పోలింగ్ నమోదు

త్రిపుర ప్రజాపాలన ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కడపటి వార్తలు అందే సరికి 81.10 శాతం ఓటింగ్ నమోదైంది. కౌంటింగ్ వచ్చే నెల 2 న చేపట్టనున్నారు. సీఎం డాక్టర్ మాణిక్ సాహా బోర్దావాలిలోని మహారాణి తులసీబటి పాఠశాలలో ఓటు వేయగా.. కేంద్ర సహాయ మంత్రి ప్రతిమా భౌమిక్ ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. సీపీఎం అధినేత, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ అగర్తలాలో ఓటు వేశారు.ఇక్కడ అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దింపేందుకు కాంగ్రెస్, సీపీఐ-ఎం చేతులు కలిపాయి. బీజేపీ తన అలయెన్స్‌గా ఉన్న ఇండిజినస్ పీపుల్స్ ఫంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) తో కలిసి ఎన్నికల్లో సీట్లను షేర్ చేసుకున్నది. ఇక్కడ కాంగ్రెస్, సీపీఐ ఎం తోపాటు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రాంతీయ పార్టీ టిప్రా (టీఐపీఆర్ఏ) మోతా అభ్యర్థులు కూడా బరిలో నిలిచారు.

# కన్ఫ్యూజ్ లేదు 3 రాజధానులే: సజ్జల



అమరావతి బ్యూరో ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని, మూడు రాజధానుల అజెండాకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. బుగ్గన చెప్పింది కూడా అదేనని, అయితే ఆయన వాఖ్యలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రానికి వికేంద్రీకరణ అవసరమన్నారు. రాజధానిపై కేంద్రం వేసిన శివరామకృష్ణ కమిటీ నివేదికను చంద్రబాబు పట్టించుకోలేదని అన్నారు. వికేంద్రీకరణకే తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఉన్నతమైన చట్టసభ ఇక్కడే ఉంటుందని, అది శాసన రాజధానిగా ఉంటుందని అన్నారు. మండలి, అసెంబ్లీ ఇక్కడే ఉంటాయని తెలిపారు. మంత్రివర్గం, సెక్రటేరియట్ విశాఖలో ఉంటాయని అన్నారు. కర్నూలులో న్యాయ రాజధాని ఉంటుందని బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రసంగంలో ఎక్కడా వివాదం లేదన్నారు. హైకోర్టు కర్నూలులో వస్తుందని, బెంచ్ మరో చోట వస్తుందనే అంశాన్నే బుగ్గన చెప్పారని అన్నారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలో ఉందని ఇవే అంశాలను కోర్టుకు నివేదిస్తామని తెలిపారు.

# బీబీసీలో కొనసాగుతున్న ఐటీ సోదాలు..

### 10 మంది ఉద్యోగులు.. 2 రాత్రులుగా ఆఫీసులోనే




న్యూఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ)కి చెందిన ఢిల్లీ, ముంబై ఆఫీసుల్లో ఐటీ సోదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ తనిఖీలు మూడవ రోజులోకి ఎంటర్ అయ్యాయి. అయితే గత రెండు రాత్రుల నుంచి పది మంది ఉద్యోగులు బీబీసీ ఆఫీసులోనే ఉన్నారు. ఐటీ దాడులు మొదలైన నాటి నుంచి వాళ్లు ఇంటికి వెళ్లలేదు. పన్ను ఎగవేత, ఆదాయం దారి మళ్లింపు ఆరోపణలపై.. ఐటీశాఖ బీబీసీ ఆఫీసుల్లో సోదాలు చేస్తున్న విషయం తెలిసిందే.యధావిధిగా తమ న్యూస్‌ను బ్రాడ్‌కాస్ట్ చేస్తున్నామని ఢిల్లీ బీబీసీలోని ఓ ఉద్యోగి తెలిపారు. చాలా మంది ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగుల నుంచి అధికారిక ఫైనాన్షియల్ డేటాను ఐటీ అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు ఐటీశాఖ అధికారులు బీబీసీ ఆఫీసులోకి ఎంటరయ్యారు. గడిచిన 45 గంటలుగా సోదాలు జరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.ఐటీ దాడులకు సంబంధించి ఆ శాఖ ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఆ దర్యాప్తునకు సహకరిస్తున్నట్లు బీబీసీ ఓ ట్వీట్‌లో తెలిపింది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# ఆలయ ప్రతిష్ట పెంచండి

## అంగరంగ వైభవంగా తిరునాళ్లు నిర్వహించండి
## కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి
## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి నిర్వహించాలి
## నూతన పాలకమండలికి శుభాకాంక్షలు
## నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ముసునూరు మండలం బలివే పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న శ్రీ భలే రామస్వామి వారి ఆలయంలో గురువారం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ఎంతో గొప్ప చరిత్ర కలిగిన, ప్రతిష్టాత్మకమైన శ్రీ భలే రామస్వామి వారి ఆలయ ప్రతిష్ట మరింత ఇనుమడింప చేయాలని సూచించారు. దక్షిణ కాశీగా విరాజల్లుతున్న బలివే పుణ్యక్షేత్రంలో మూడు రోజులు ఎంతో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి తిరునాళ్ల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు.

ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు చెలరేగకుండా, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించాల్సిందిగా సూచించారు. వీఐపీల దర్శనం సందర్భంగా సామాన్య భక్తులకు ఆటంకం ఏర్పడకుండా, తొక్కిసలాట, తోపులాట లకు తావు లేకుండా తగిన చర్యలు చేపడుతూ తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శిస్తే, ముందు టేడు 1.50 లక్షల మంది భక్తులు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

నూతన పాలకమండలి:

శ్రీ భలే రామస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా నాగుల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా చలి ముంత నిర్మల, జంపిన రాహేలు, కొండూరు పద్మలత, ముతినేని రాంబాబు, మరదల లక్ష్మణరావు, చిలకలపూడి జితేంద్ర లక్ష్మణ కాళీ వరప్రసాదరావు, ఆలయ అర్చకులు టి అరుణ భాస్కరరావు ఎక్స్ అఫీషియోగా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్, దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ సెక్రటరీ హోదాలో హరి జవహర్లాల్ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి అనుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలనాధికారి తల్లాప్రగడ విశ్వేశ్వరరావు, ముసునూరు వైస్ ఎంపీపీ కోటగిరి రాజా, జడ్పిటిసి వరికూటి ప్రతాప్, లోపూడి గ్రామ సర్పంచ్ పేరం కృష్ణ, బలివే సర్పంచ్ రావు సుధాకర్, తాత గుడి ఆలయ చైర్మన్ లింగాల శేఖర్, నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్, నూజివీడు రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, ముసునూరు ఎస్సై కుటుంబరావు, ముసునూరు తహసిల్దార్ దానరి సుధా, ముసునూరు ఎండిఓ జి రాణి, ఆలయ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శాసనమండలి ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేసే ధనం, మద్యం అరి కట్టాలి: జిల్లా కలెక్టర్లు విజయ కృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 16: శాసనమండలి ఎన్నికలొఇతర బహుమతులు పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె. విజయకృష్ణన్ ఆదేశించారు. శాసనమండలి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభం కావడంతో జిల్లా ఎస్.పి., జిల్లా సంయుక్త కలెక్టర్ తో స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఆమె అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా శాసనమండలి ఎన్నికలు జరగాలన్నారు. ఇందుకోసం ఎన్నికల మార్గదర్శకాలను అధికారులు అనుసరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎట్టిపరిస్థితుల లోనూ ఓటర్లను ప్రభావితం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం బాపట్ల జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి సి.ఎమ్.సి.ఆర్. కంప్లెయింట్స్ మానిటిరింగ్ కంట్రోల్ రూమ్ మరియు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలపాటు కాల్ సెంటర్ పనిచేస్తుందని, ఈ నెల 17వ తేదీ నుంచి టోల్ ఫ్రీ నెం : 95050 46500 అందుబాటులో ఉంచామన్నారు. ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారిగా చీరాల ఆర్డీఓ సరోజిని వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 23వ తేదీతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. శాసనమండలి ఎన్నికలకు 200 మంది పోలింగ్ సిబ్బందిని తక్షణమే నియమించాలని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం 13 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని, శుక్రవారం నుంచి ఆ బృందాలు ఎన్నికల విధుల్లో ఉంటాయన్నారు. ఎమ్.సి.సి. (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్) కోసం 13 టీములు నియమించామన్నారు. ముఖ్యంగా 13 మండలాలలోని చెక్ పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీములు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి.ని కలెక్టర్ ఆదేశించారు. అలాగే శాంతిభద్రతల స్థాపన కోసం మండలాలవారీగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఎక్సైజ్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో టీములు మూడు, ఆడిట్ టీమ్ నియమించామన్నారు. ఎన్నికలు జరిగే 13 మండలాలకు నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థంగా అమలు చేయడానికి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. శాసనమండలి ఎన్నికల కోసం బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను అధికారులు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ బూతులలో కనీస సౌకర్యాలు ఏర్పాటుపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా పోలీస్ అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఆయా మండలాలలో నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసుకునే బాధ్యత ఎమ్.పి.డి.ఓ.లదేనన్నారు. మున్సిపాలిటీలకు ప్రత్యేక కమిటీలను ఆయా కమిషనర్లు నియమించుకోవాలన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి ప్రణాళికలు రూపొందించుకుని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి. వకుల్ జిందల్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం అమలుపరచాల్సిందే: నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా



చీరాల, ఫిబ్రవరి 16, ప్రజాపాలన : పంచాయతీ పరిధిలోని షాపుల కేటాయింపులలో, దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను, ఖచ్చితంగా అమలుపరచాల్సిందేనని, నవ్యాంధ్ర వికలాంగుల హక్కులసేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా డిమాండ్ చేశారు. పొదిలి నగర పంచాయితీ కార్యాలయంలో కమిషనర్ జోసఫ్ డేనియల్ ని షేక్ కాలేషా కలిసి, నగర పంచాయితీ పరిధిలోని, పంచాయితీ షాపుల కేటాయింపు లలో, దివ్యాంగులహక్కులచట్టం 2016 ప్రకారం, నాలుగుశాతం రిజర్వేషన్లు అమలుపరచాల్సిందిగా, కమిషనర్ కు వినతిపత్రం అందజేశా రు.రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 63ను అమలుపరిచి, దివ్యాంగులకు ఆర్థికంగా ఎదగటానికి, ఉపయోగకరంగా ఈ షాపులను, దివ్యాంగులు వినియోగించుకోవడం జరుగుతుందని కోరగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి, ఖచ్చితంగా దీన్ని అమలుపరిచే విధంగా, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బి.వి. నరసింహారావు, ముల్లా మదార్ వలి, దేవేళ్ళ ఆంజనేయులు, సయ్యద్. రజాక్, పంగులూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. ప్రతీ హామీ అమలు: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. గురువారం 58 వ డివిజన్ 258 వ వార్డు సచివాలయ పరిధిలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి నాలుగో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మం గారి వీధి, నెమలి బిల్డింగ్ రోడ్డు, పైపుల రోడ్డు జంక్షన్ లో విస్తృతంగా పర్యటించి.. 274 గడపలను సందర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమకు అండగా నిలుస్తున్నాయని, ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు ప్రజలు చెప్పారు. ఈ ప్రభుత్వంలో తామంతా చాలా సంతోషంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్ కు తమ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆనందంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను ఎమ్మెల్యే మల్లాది విష్ణు అక్కడికక్కడే పరిష్కరించారు. కుల, ఆదాయ పత్రాల కోసం తొలిరోజు విన్నవించిన సరోజినీ దేవి అనే మహిళకు.. ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డీఈ రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, 62వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, అలంపూర్ విజయ్, తోపుల వరలక్ష్మి, క్రాంతి, అంజి, శ్యామ్, వసంత్, మన్నెం అశోక్, శోభనాలు, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర సేవ పనిముట్లు పంపిణీ



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 16: గోకవరం1,2 యాగ్రంపలేం 1,2 తంటికొండ అచ్యుతాపురం గుమ్మల్లదొడ్డి గ్రామముల లోని 5 గురు రైతులు కలిసివారి సిబిల్ స్కోర్ చెక్ చేసుకుని గ్రూప్ గా ఏర్పడి అకౌంట్ ఓపెన్ చేసినట్లైతే ఆ గ్రూప్ కివ్యవసాయ యంత్ర సేవ పథకం లో ట్రాక్టర్ రోతోవేటర్ తైవాన్ స్ప్రయేర్ లు బ్యాటరీ స్ప్రయేర్లు పరికరాలు ఒక్కో గ్రూప్ 15 లక్షల వరకు విలువచేసే పనిముట్లును 30-40% (గరిష్ఠంగా 6 లక్షల) రాయితీ పై ప్రభుత్వం వారు ఇవ్వనున్నారు.ఆసక్తి ఉన్న రైతులు సమీపం లోని రైతు భరోసా కేంద్రం ను సంప్రదించి అకౌంట్ ఓపెన్ చేయాలి.షరతులు:1. 5 గురు రైతులకు పొలం ఉండాలి.2. 5 గురు ఒకే రేషన్ కార్డ్ / ఒకే కుటుంబానికి సంబంధించిన వారు కాకుండా ఉండాలి. 3. గ్రూప్ గా ఏర్పడి బ్యాంక్ లావాదేవీలు చూసుకోవాలి. 4. ఫిబ్రవరి 2023 నెలతో ఈ పథకం గడువు ముగియనున్నది.మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## విగ్రహ ప్రతిష్ట వేడుకలలో వైసిపి ఇన్చార్జ్ వెంకటేష్ ప్రత్యేక పూజలు



చీరాల, ఫిబ్రవరి 16, ప్రజాపాలన : చెన్నకేశవ స్వామి కృపా కటాక్షాలు, ప్రసాద్ నగరం, చీరాల ప్రాంత ప్రజల మీద ఉండాలని, ఆ స్వామి దయతో చీరాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చెందేవిధంగా కృషి చేస్తానని, ప్రసాద్‌నగరం ప్రజలకు అన్ని విషయాలలో అండగా ఉంటానని, వైఎస్ఆర్సిపి చీరాలఇన్చార్జ్ కరణం వెంకటేష్ స్పష్టం చేశారు.చీరాల ప్రసాద్ నగరం గ్రామపెద్దల ఆధ్వర్యంలో, ప్రసాద్ నగరం నందు, శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి, పరమేశ్వర బాణ లింగం స్వామి,విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నందీశ్వర స్వామి మూర్తుల విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం, శాంతి కళ్యాణం, కనుల పండువగా నిర్వహించారు. వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేష్ తో పాటు, మున్సి పల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు లు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రతినిధులు, ప్రసా ద్ నగరం గ్రామ పెద్దలు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసిపి ఇంచార్జ్ కరణంవెంకటేష్‌కు, ఘన స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా ఘనం గా సన్మానించారు.కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చుండూరు వా సు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి. డాక్టర్ తాడివలస దేవ రాజు, వడ్లమూడి శ్రీనివాస రావు, ఆకురాతి ప్రసాద్, మద్దిసాని శ్రీనివాసరావు, వడ్లమూడి గోపి, సుబ్రహ్మణ్యం, పాకల శ్రీను, అర్చక స్వామి నాగప్రసాద్, బుర్ల మురళీ కృష్ణ, వాక కృష్ణ రెడ్డి, కోడూరి ప్రసాద్ రెడ్డి, బత్తుల అనిల్, కంపా అరుణ్, ప్రసాద నగరం పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు న్యాయం జరిగేలా చూడండయ్యా..: నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా



చీరాల, ఫిబ్రవరి 16, ప్రజాపాలన : పొదిలి ప్రాంతంలో దివ్యాంగులకు న్యాయం జరిగేలా చూడండయ్యా అంటూ, ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డికి ,నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కలిసి విజ్ఞప్తి చేశారు.పొదిలి పట్టణంలో, 2018 వ సంవత్సరంలో 47 మంది దివ్యాంగులకు, ఇంటి నివేశన స్థలాలను ఇచ్చి, పట్టించుకోక పోవడంతో, చిల్ల చెట్లు పెరిగి, కట్టుకున్న ఇళ్లల్లో పాములు సైతం తిరుగుతున్నాయని, మొత్తుకున్నా, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, అధికారులు పట్టించుకోవటం లేదని, తమ ఆవేదనను వ్యక్తం చేసి,జంకె వెంకటరెడ్డి కి, వినతి పత్రం అందజేశారు. దివ్యాంగులకు న్యాయం జరిగేలా, తగి న చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన జంకే వెంకటరెడ్డి ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.వి. నరసింహారావు, ముల్లా మథర్ వలి, సయ్యద్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 17, ఫిబ్రవరి 2023

# రక్షణ వ్యయం మీద చర్చ ఏదీ?

బడ్జెట్ సెషన్ మొదటి వరస పూర్తయినా, అదానీ గొడవే తప్ప అసలు చర్చ లేదన్న ప్రభుత్వ విమర్శలో కొద్ది నిజం ఉంది. వచ్చే ఏడాది 75 దేశాలకు రూ.40వేల కోట్ల మిలటరీ సామగ్రిని ఎగుమతి చేయబోతున్నాంబీ దేశ విదేశ పెట్టుబడులకు ఈ రంగంలో మంచి అవకాశాలు– అని ప్రధాని మోదీ ప్రకటించారు (2017లో ఈ రక్షణ రంగంలోకి ప్రవేశించిన అదానీకి ఎన్ని అవకాశాలు కల్పించారో మాత్రం ఆయన చెప్పలేదు).కొత్త కేంద్ర బడ్జెట్ మొత్తం రూ.45లక్షల కోట్లు కాగా, అందులో రక్షణ కేటాయింపులు రూ.5.94 లక్షల కోట్లు. ఇది గత ఏడాది కంటే 13శాతం ఎక్కువ అని రక్షణ శాఖ చెప్తున్నప్పటికీ, గత ఏడాది 'కేటాయింపు' (బడ్జెట్ ఎస్టిమేట్)తో పోలిస్తే నిజమేకానీ, 'సవరించిన అంచనా' (రివైజ్డ్ ఎస్టిమేట్) కన్నా 1.5శాతం మాత్రమే ఎక్కువ అని విమర్శకులు అంటున్నారు. జీతభత్యాలు, పెన్షన్లు పోను పెట్టుబడి వ్యయానికి – అసలు యుద్ధసాధన సంపత్తికి – కేటాయింపు కేవలం 1.47 లక్షల కోట్లేననిబీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, డాలరు విలువతో పోలిస్తే, పడిపోతున్న రూపాయి విలువ దృష్ట్యా ఇది నామమాత్రమేనని ఆ లాబీల వాదన.రక్షణ బడ్జెట్ లెక్కలు అర్ధసత్యమే అన్నది పూర్తి నిజం. గల్వాన్ కన్నా ముందే ఆయుధాల దిగుమతిలో మొదటి ర్యాంకుకి చేరిన దేశం మనది. ఎగుమతులు, ప్రైవేటు రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం, ఎఫ్‌డి?ఐ 50శాతం మించేందుకు అనుమతి... వీటితో రక్షణశాఖకూ వ్యాపార'కళ' వచ్చేసింది. 15లక్షల భారీ బలగాలతో భారత సైన్యానిది ప్రపంచంలో రెండో స్థానం. సైన్యాలే గాక, దేశ భద్రత పేరిట భారీ ఖర్చులు హోం శాఖ బడ్జెట్లో ఉన్నాయి: సరిహద్దుల్లోనే గాక దేశం లోపలా డ్యూటీ చేసే 10 లక్షల కేంద్ర సాయుధ బలగాలకై కేటాయించిన రూ.1.27లక్షల కోట్లూ చేర్చుకొని చూడాలి. ఇందులో సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, సశస్త్ర సీమాబల్, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, అస్సాం రైఫిల్స్, కశ్మీర్ లైట్ ఇన్ఫాంట్రీ వంటి దళాలు ఉన్నాయి. కేవలం ప్రధాని ప్రత్యేక భద్రతా దళం ఎస్పీజీకే రూ.433 కోట్లు! అణుశక్తి పేరుతో అణ్వాయుధ వ్యవస్థకి రూ.26వేల కోట్లూ రక్షణ బడ్జెట్‌లో భాగమే. అంతరిక్ష వ్యయం రూ.12,554 కోట్లు. అయినా దేన్నీ రక్షణ బడ్జెట్లో చూపరు. ఇవన్నీ కాక, లెక్కలు, ఆడిట్లూ లేని రహస్య ఖాతాలెన్నో. అందువల్ల కేటాయింపులు చాలవని చెప్పేవి దేశ విదేశ ఆయుధ లాబీలు మాత్రమే!సైన్యం కేవలం సరిహద్దుల రక్షణకోసమేనన్నది అర్ధసత్యమే. మనకీ, మన మీడియాకీ గోపూజతో పాటు జై జవాన్ అంటూ మిలటరీని కూడా పవిత్ర గోవుగా చూడటం, చూపెట్టడం అలవాటు. కానీ విస్మరించలేని చేదు నిజాలు కొన్ని ఉన్నాయి. పౌర ప్రజా పోరాటాలను, జాతుల ఉద్యమాలను అణచివేయటానికై సైన్యాల్ని ప్రయోగించటాన్ని కొందరు సైనికాధికారులే వ్యతిరేకించారు. కశ్మీర్ విభజన, ఆర్టికల్ 370 రద్దు తర్వాత 'యుద్ధం వంటి పరిస్థితులు' పేరిట 1.75 లక్షల అదనపు సాయుధ బలాలతో కలిపి సుమారు 9.5 లక్షల మంది సైన్యం కశ్మీరులో నియోగించబడింది. 'ముస్లిం' టెర్రరిస్టుల వల్ల అది తప్పదని వాదించే వారు గమనించాల్సినవి ఉన్నాయి. ఇతర మతాల ప్రజలుండే పంజాబు, అసోం, ఈశాన్య, మధ్య భారత్ ల్లోనూ అనేక అణచివేతలకు సైన్యాన్ని ఉపయోగించారు. ఈశాన్య భారతదేశంలో 5–6 లక్షలమంది సైన్యాన్ని దశాబ్దాలుగా ప్రయోగిస్తున్నారు.జడ్జీల రాజకీయ అభిప్రాయాలకు అభ్యంతరం చెప్పిన ప్రభుత్వాలు మిలటరీ అధికార్లనీ రాజకీయాల్లోకి దించటం – మంత్రులుగా, గవర్నర్లుగా నియమించటం– చూస్తున్నాం. చైనాలా కాకుండా మన సైన్యం రాజకీయాలకు అతీతం అంటారు కానీ, ఇక్కడి అత్యున్నత సైనిక ఆఫీసర్లు సైతం రాజకీయ పదవులు పొందారు, ఆశిస్తున్నారుబీ వి.కె. సింగ్ బీజేపీ నేతగా మోదీ మంత్రిమండలిలో ఉన్నారు. సైన్యాన్ని, పాకిస్థాన్‌పై మెరుపుదాడుల్ని, వాటి సేనాని జనరల్ రణబీర్ సింగ్‌ను మోదీ, అమిత్ షాలతో కలిసిన ఫోటోల్ని ఎన్నికల కోసం వాడుకున్న ధోరణిని నిరసిస్తూ, ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేజర్ జనరల్ అశోక్ మెహతా గొంతెత్తారు. మిలటరీ ఎగుమతి దిగుమతి వ్యాపారాల్లో అనేకులు సీనియర్ మిలటరీ అధికార్లు – విదేశీ కంపెనీలకు కూడా – బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నారు. బోఫోర్స్ నుంచి రఫేల్ యుద్ధ విమానాల దాకా 'స్కాములతో' వీరికీ ప్రమేయం ఉందిబీ వారి పాత్ర లేకుండా ఫైళ్లు కదుల్తాయా? సరిహద్దుల్లో స్మగ్లింగులోనూ అంతే. డ్రగ్స్ అటుంచి, కేవలం టింబరు స్మగ్లింగు ఏటా మూడువేల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఆకర్షణీయ అంకెల గారడీ ఎన్నికల ముందు బడ్జెట్లలో సహజంగానే అధికం. కేటాయింపుల కన్నా అసలు ఖర్చు తక్కువ ఉండటం విద్య, వైద్యం, సంక్షేమం వంటి రంగాల్లో మామూలే. కాగా రక్షణ బడ్జెట్లో మాత్రం కేటాయింపుల్ని మించిన ఖర్చులు సర్వసాధారణం. 2020–21లో రూ.20,776 కోట్లు, 2021–22లో రూ.24,689కోట్లు అలా అదనంగా ఖర్చు చేశారు. ఆకలి మానవాభివృద్ధి వంటి సూచికల్లో అధమ ర్యాంకులు సాధిస్తున్న ఇండియా రక్షణ ఖర్చుల్లో మాత్రం అమెరికా చైనా తర్వాత – రష్యాను మించి – మూడో ర్యాంకు సాధించింది! అమెరికా తన జిడిపిలో 3.7శాతం, చైనా 1.7శాతం రక్షణకై ఖర్చు చేస్తుండగా, ఇండియా తన తాహతుకి మించి 2.9శాతం ఖర్చు చేస్తున్నది. దేశభద్రత కేవలం సైనిక, ఆయుధ బలగాలపై ఆధారపడి ఉండదు. వేలాది అణ్వాయుధాలు ఉన్నా సోవియట్ పతనం తప్పలేదు. పటిష్టంగా లేకపోవటమే గాక, ఆర్థిక వ్యవస్థ మిలటరీకరణే పతనానికి ఒక ముఖ్య కారణం.ఇంతకూ దేశరక్షణ అంటే సరిహద్దుల రక్షణేనా అన్నదీ ఆలోచించాలి. బహుళజాతి సంస్థలు డివిడెండ్లు, వడ్డీల రూపంలో ఇండియా నుంచి తరలించుకుపోయింది 2018లో రూ. నాలుగు లక్షల కోట్ల పైనే. వారి వ్యాపారమూ అమ్మకాలూ మనదేశంలోనే సాగినా, ఇక్కడ కార్పొరేట్ పన్నుల్ని చెల్లించరు. ఎందుకంటే విదేశాల్లో (మారిషస్, సింగపూర్) రిజిస్టరై, ఆదాయాన్ని లాభాల్ని అక్కడివిగానే చూపిస్తాయి. ఈ విధంగా ఇండియా ఏటా వెయ్యి కోట్ల డాలర్లు నష్టపోతోందని అంచనా. గ్లోబలైజేషన్ తర్వాత దోపిడీ రూపురేఖలు తెలియకుండా పోయాయి. ఇలా తరలించుకుపోయే విధానాల్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. మన మేధోవనరుల తరలింపును నష్టదాయకమైన బ్రెయిన్ డ్రెయిన్ అనే వాళ్ళం. వారి వలస వల్ల అమెరికాకి ఏటా లక్షల కోట్ల లాభం. వారు అక్కడ అత్యంత ధనికులుగా ఉండి, వారి మార్కెట్‌కీ, పన్నుల సమీకరణకూ తోడ్పడుతున్నారు. మనం ఎన్‌ఆర్ఐ నిధులతో సంతృప్తి పడుతున్నాం! ఇలా సామ్రాజ్యవాద దోపిడీకి దోహదం చేస్తూ, దేశ 'రక్షణ' ఏమిటి? మనం రక్షించుకునేది ఏముంది సరిహద్దుల మట్టి తప్ప? విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి వంటి సంక్షేమ పద్దులకు కేటాయింపులు పెరగలేదని, తగ్గాయని చెప్తున్నారు. రక్షణ బడ్జెట్ గురించి ఆ లాబీల వారూ ఇలాగే వాపోతున్నారు. అయితే ఉన్న నిధుల్లో దేనికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది కీలకాంశం. వృథా, అవినీతి, దుర్వినియోగమూ అన్ని శాఖల్లో లాగే రక్షణ శాఖలోనూ ఉన్నాయి. నిజానికి ఖచ్చితమైన పరిశీలన, దర్యాప్తు, ఆడిటింగ్ లేని, బయట పెట్టని శాఖ ఇదే. పార్లమెంటుకి ముఖ్యంగా లోక్‌సభకి ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత, హక్కూ ఉన్నా ఎన్నడూ నోరెత్తటం లేదు.

# సత్యంతోనే సమాజ పురోగమనం

## నేడు సత్యాన్వేషణా దినోత్సవం సందర్భంగా..



తమకు తెలియని కాలంలో మానవ సమాజం కొన్ని నమ్మకాలను, విశ్వాసాలను తయారు చేసుకుని ఉండవచ్చు. కాలక్రమంలో పరిశీలన వల్ల, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపించారు. రుజువైన సత్యాన్ని... విశ్వాసాలు, నమ్మకాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు, ఇప్పుడు, భవిష్యత్తులోనూ ఉంటాయి. వాటిని ఎదుర్కొని సత్యాన్ని ముందుకు తీసుకుపోవాలి. 1600లో బ్రూనోని సజీవ దహనం చేసినఇటలీ పాలకులు 1889లో తమ తప్పు తెలుసుకుని సత్యమే గెలుస్తుంది అని బ్రూనో స్థూపాన్ని నిర్మించారు. సత్యం చెప్పడం అంత సులభం కాదు. ఉన్న విషయాన్నే చెబుతున్నాం కదా అనుకుంటాం. కానీ, ఆ సత్యం పాలకులకు నచ్చకపోతే, సత్యం పలికిన వారికి, సత్యం కోసం నిలబడిన వారికి కష్టాలు తప్పవు. అటువంటి ఉదంతాలు చరిత్రలో ఎన్నో నమోదయ్యాయి. ప్రాణం పోతున్నా సత్యం కోసం నిలబడి మృత్యువు ముఖంపై చిరునవ్వుతో సంతకం చేసిన వారెందరో ఉన్నారు. అటువంటి వారు చరిత్రలో చిరస్థాయిగా నిలబడ్డారు.

### నిజం కోసం నిలబడ్డవారు...

నమ్మకాలు కాదు నిరూపణలు కావాలని, వాస్తవ విషయాలు ప్రచారం చేసి, నమ్మకాలను ప్రశ్నించినందుకు చార్వాకులను భౌతికంగా తుదముట్టించారు. ప్రాణాలు తీస్తున్నా...వారు సత్యం కోసం ప్రచారం చేయడం ఆపలేదు. ఈ సమస్త విశ్వం ప్రకృతి సూత్రాల మీదే ఆధారపడుతుందని వారు నిరూపించారు. రాక్షసులని ప్రచారం చేసినా ఎక్కడా రాజీ పడలేదు, భయపడలేదు. అందుకే చార్వాకులు భారతదేశ మొదటి భౌతికవాదులుగా చిరస్థాయిగా నిలిచిపోయారు. వారు చెప్పిన సత్యం నేటికీ వాస్తవంగానే ఉంది. ఎవరికో ఇచ్చ కలగటం...మానవుడు, భూమి, సమస్త ప్రపంచం ఏర్పడిందని, ఇప్పుడున్న ఈ రూపం లోనే మనిషి ఉద్భవించాడని, తన కష్టాలకు, సుఖాలకు, జ్ఞానం, చైతన్యం అంతా తన చేతుల్లో ఏమీ లేదని చెప్పే నమ్మకాలకు భిన్నంగా పరిసరానుగుణ్యతను, పరిణామవాదాన్ని డార్విన్ నిరూపణలతో సహా నిరూపించారు. పరిసరాలకు అనుగుణంగా తన శరీర నిర్మాణాన్ని, ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చుకోగలిగిన జీవులు అభివృద్ధి చెందుతూ వస్తాయని, నిటారుగా నిలబడటానికి మనిషి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడని శాస్త్రీయంగా నిరూపించినా ఆ రోజు నమ్మకాల పేరుతో అంగీకరించలేదు. కానీ ఇదే సత్యమని నిరూపితమైంది. ఈ మాట చెప్పినందుకు డార్విన్‌ని హింసించారు. జైలు పాలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. అవహేళనకు గురిచేశారు. అయినా డార్విన్ సత్యం కోసం నిలబడ్డాడు.

### సత్యాన్వేషణ కోసం ఎన్ని కష్టాలో..!

సత్యాన్వేషణకు హేతువు, తర్కం ప్రధాన సూత్రాలని–నమ్మకం కాదని కోపర్నికస్, బ్రూనేలు ఎలుగెత్తి చాటారు. భూమి కేంద్రంగా సమస్త విశ్వం తిరుగుతుందని చెప్పే నమ్మకం తప్పని, సూర్యకేంద్ర సిద్ధాంతం వాస్తవమని, సూర్యుడు నక్షత్రం మాత్రమేనని, దీని చుట్టూ విశ్వం తిరుగుతుందని చెప్పినందుకు కోపర్నికస్ మత పెద్దల నుండి అనేక ఆంక్షలు ఎదుర్కొన్నాడు. సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నందుకు బ్రూనే కు మతపెద్దలే 8 సంవత్సరాలపాటు అత్యంత దారుణ పద్ధతిలో కఠిన కారాగార శిక్ష విధించారు. అప్పటికీ ఆయనలో మార్పు రాకపోవడంతో ఇటలీ వీధుల్లో సజీవ దహనం చేశారు. 1600 సంవత్సరం ఫిబ్రవరి 17 ఇటలీ వీధుల్లో ప్రజలందరి సమక్షంలో అత్యంత కిరాతకంగా బ్రూనేని సజీవ దహనం చేయటానికి ఒక క్షణం ముందు... ఇప్పటికైనా భూకేంద్ర సిద్ధాంతమే వాస్తవం అని చెప్పి నీ ప్రాణాల్ని దక్కించుకోమని చెప్పిన పాలకులకు... "నన్ను భౌతికంగా దహనం చేసినా నిజం ఎప్పటికైనా నిజంగానే నిరూపితం అవుతుంది" అని బదులిచ్చాడు. బ్రూనో మరణం జ్ఞాన సముపార్జనకు, సత్యాన్వేషణకు, హేతుబద్ధ ఆలోచనలకు గొప్ప పునాదిని వేసింది. ఆధునిక భౌతిక శాస్త్రం, సమాజం వేగంగా అభివృద్ధి చెందటానికి బాటలు వేసింది. ప్రపంచ ఖగోళ వింతల్ని చూడటం కోసం తన జీవితాంతం కృషి చేసి, గెలీలియో టెలిస్కోప్‌ని కనుగొన్నాడు. సూర్యుడు చుట్టూ గ్రహాలన్నీ తిరుగుతాయని చెప్పినందుకు పాలకవర్గం ఆయనకు యావజ్జీవ శిక్ష వేసింది. యావజ్జీవ శిక్ష కాలంలోనే గుడ్డివాడయ్యాడు. కారాగారంలోనే చనిపోయాడు. శాస్త్రీయ వాస్తవాలను తెలియజేసి, ఈ ప్రపంచమంతా వెలుగులు నింపాలని ప్రయత్నించిన ఒక మహా మనిషిని మూఢ?త్వం బలిగొన్నది. మనిషి ఈ రూపంలో రావటానికి, నిటారుగా నిలబడడం కోసం శ్రమ కీలమని చెప్పిన సామాజిక తత్వవేత్తలు కారల్ మార్క్స్, ఏంగెల్స్. వీరిని నాటి నుండి నేటి వరకు కొందరు తూలనాడుతూనే ఉన్నారు. వ్యంగ్య విమర్శలు చేస్తూనే ఉన్నారు. వారు చెప్పింది నిజమని నిరూపితమైన తర్వాత కూడా అంగీకరించడానికి నిరాకరించేవారు ఉన్నారు.

### విప్లవ వీరులది సత్యం బాటే...

చేగువేరా, ఫైడల్ కాస్ట్రో, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో తాము నమ్మిన సిద్ధాంతం కోసం, సత్యాన్ని ప్రచారం చేయటం కోసం తమ ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించారు. "ఏ క్షణాన మరణం సంభవించినా, నేను దాన్ని ఆహ్వానిస్తాను. కానీ ఒక్క మాట. ఈ యుద్ధభేరి మరో చెవికి వినిపించాలి. నా చేతి లోని ఆయుధం మరో చేతిని అందుకోవాలి. సామాజిక బాధ్యత బరువు అనుకుంటే, ఉద్యమాలు మనకెందుకులే అనుకుంటే బానిసగా బతికేందుకు సిద్ధపడాలి. నా ఒక్కడి వల్లే దేశం మారిపోతుందా... అనుకునే ఏ ఒక్కడి వల్లా ఈ దేశానికి ఉపయోగం లేదు" అంటాడు చేగువేరా. "మనుషులను చంపగలరేమోగానీ, వారి ఆశయాలను మాత్రం చంపలేరు. సత్యం కోసం చనిపోయిన వారు ఎల్లకాలం బతికే ఉంటారు" అని భగత్ సింగ్ చెప్పాడు.

### నాడే కాదు... నేడు కూడా..

నాడే కాదు నేడు కూడా నిజాలు చెప్పిన వారిని, సత్యం కోసం నిలబడిన వారిని భౌతికంగా హతమార్చిన లేదా మానసికంగా హింసిస్తున్న సందర్భాలు ఉన్నాయి. నిజ జీవితానికి అత్యంత దగ్గరగా పాలకవర్గాల నిజస్వరూపాన్ని కళ్లకు కట్టినట్లు పాటల ద్వారా, చిన్న చిన్న వీధి నాటకాల ద్వారా ప్రజా కళ కోసం జీవితాన్ని అంకితం చేసిన హాష్మీని ఢిల్లీ నడివీధిలో అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సమాజాభివృద్ధికి శాస్త్రీయ విజ్ఞానం అవసరమని, మూఢ నమ్మకాలు లేని సమాజాన్ని ఆవిష్కరించటానికి రాష్ట్రమంతా తిరిగి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ విషయాలను, శాస్త్రీయ అంశాలను సమాజానికి అర్థమయ్యేటట్లు ధబోల్కర్ బోధించారు. మూఢ నమ్మకాల వ్యతిరేక చట్టాన్ని తీసుకురావాలని ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో ఆయన్ను మతోన్మాదులు అత్యంత కిరాతకంగా చంపేశారు. చరిత్ర అంటే ఊహాగానాలు కాదని, పరిశోధనల ద్వారా నిరూపితమైన వాస్తవమైన చరిత్రేనని, వక్రీకరించిన చరిత్రలను కాదని వాస్తవ చరిత్రను చెప్పటానికి ప్రయత్నం చేసిన కల్బుర్గిని ఇంట్లోనే తుపాకి గుళ్లకు బలిచేశారు. దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల వల్ల సమాజం అభివృద్ధి చెందడం లేదని, ఈ అసమానతలను రూపుమాపటానికి నిరంతరం గోవింద్ పన్సారే కృషి చేశారు. అసమానతలను రూపుమాపటానికి చేసిన కృషిని జీర్ణించుకోలేని వారు అత్యంత కిరాతకంగా గోవింద్ పన్సారేని చంపేసారు. ఈ దేశం అందరిది అని, సమాజంలోని సంపద అందరి సమిష్టి కృషి వల్ల ఉత్పత్తి అవుతుందని, భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశమని గౌరీ లంకేష్ ప్రచారం చేశారు. వివిధ రకాల మతాలు, కులాలు, సంస్కృతులు ఉన్న భారత దేశంలో మతతత్వ ఆలోచనలను ప్రచారం చేయటాన్ని వ్యతిరేకించారు. ఇలా మతతత్వాన్ని వ్యతిరేకించడంతో గౌరీ లంకేష్‌ని చంపేశారు.

### సత్యమే గెలుస్తుంది

తమకు తెలియని కాలంలో మానవ సమాజం కొన్ని నమ్మకాలను విశ్వాసాలను తయారు చేసుకుని ఉండవచ్చు. కాలక్రమంలో పరిశీలన వల్ల, ప్రయోగాల వల్ల ఆ నమ్మకాలు, విశ్వాసాలు తప్పని నిరూపించారు. రుజువైన సత్యాన్ని... విశ్వాసాలు, నమ్మకాల పేరుతో తిరస్కరించే శక్తులు అప్పుడు, ఇప్పుడు, భవిష్యత్తులోనూ ఉంటాయి. వాటిని ఎదుర్కొని సత్యాన్ని ముందుకు తీసుకుపోవాలి. 1600లో బ్రూనోని సజీవ దహనం చేసిన ఇటలీ పాలకులు 1889లో తమ తప్పు తెలుసుకుని సత్యమే గెలుస్తుంది అని బ్రూనో స్థూపాన్ని నిర్మించారు. డార్విన్ పరిణామవాదం వాస్తవమని కరోనా సందర్భంలో కూడా నిరూపితమైంది. ఇమ్యూనిటీని పెంచుకోగలిగిన జీవులే బతికాయి. సైన్స్ ద్వారా తయారైన వ్యాక్సినే మానవ సమాజాన్ని రక్షించింది. అందుకే పాలకులు వారి పరిపాలన ఆధిక్యత కోసం సత్యం మాట్లాడిన వారిని, వాస్తవాలు చెప్పేవారిని ఇబ్బంది పెట్టినా అంతిమ విజయం సత్యందే. సైన్స్ ఫలాలను అనుభవిస్తూ సైన్స్‌ను కాకుండా మూఢ నమ్మకాలకు విలువ ఇచ్చేవారిని ఎలా అర్థం చేసుకోవాలి? సత్యం కోసం ఏ కాలంలోనైనా కొద్దిమంది మాత్రమే నిలబడతారు. కాని అలా నిలబడ్డవారు తమ ఆచరణ ద్వారా మరికొద్దిమందిని నిలబడేటట్లు ప్రభావితం చేస్తారు. సత్యం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటారు. సత్యం నమ్మడం, నమ్మకపోవడంపై ఆధారపడి ఉండదు. ఏ కాలంలోనైనా పరిశోధనల ద్వారా నిరూపణకు నిలబడడం మీద ఆధారపడి ఉంటుంది. సత్యం ప్రశ్నించడాన్ని నేర్పుతుంది. చైతన్యపరుస్తుంది. చావో రేవో తేల్చుకునైనా సత్యం వైపే నిలబడమంటుంది.

అందుకే పాలక వర్గాలకు సత్యం సరిపడదు. సత్యం గొంతుక నొక్కాలని చూస్తారు. సత్యాన్ని లోతుల్లోకి పూడ్చేశామని ఆనందపడతారు. కాని సత్యం లోతులను సైతం పెకలించుకుని మొలకెత్తుతూనే వుంటుంది. సత్యం ఎప్పుడూ సత్యమే. సత్యమే జయిస్తుంది. సత్యం కోసం నిలబడితే, ఇంత చైతన్యం వస్తే, నిటారుగా నిలబడ్డ వారందరూ సత్యం కోసం నిలబడితే, సమాజ గమనం సమానత్వం వైపు దూసుకుపోతుంది.

# నమ్మకమైన గురి


దీపం కత్తి పట్టుకుని
చీకటిపై యుద్ధం ప్రకటిస్తుంది 'వొత్తి'
తనువు చాలిస్తున్న
చలించని కాంతి నిబ్బరం వొత్తిది

అదృశ్య దారుల్లో వాయు వాగుపై
పరిమళాల్ని చిందేది 'పూలు'
నలిగిపోతున్న కొసల్లోనూ
రెప్పవాల్చని మెలుకువ స్వప్నం పూలది

పచ్చని పొద్దుల తాండవంతో
శూన్యం అందలంపై
శ్వాస దీపాల్ని మలిగిస్తుంది 'చెట్టు'
ఒట్టి బక్కచిక్కిన బర్రల వీపుమీదైనా
ఊపిరి పోసుకునే కలల వసంతం చెట్టుది
పిడచకట్టిన మట్టి పెదవుల
సాలు దండెంపై వాలిన పచ్చల పిట్ట
'కవిత్వం'

వడిలిపోతున్న క్షణాల్ని వెంటేసుకొని
ఒక రెక్కతో నైనా శ్వాసించి వెలుగు వానై
కురిసే
నమ్మకమైన గురి 'కవిది'!

– ఈ.రాఘవేంద్ర



## సర్పంచ్ సూతి వీరకృష్ణప్రసాద్ ఏర్పాటు చేసిన రాజులబాబు పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్యపేటలో తిరుమాలి సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ ఏర్పాటు చేసిన కొండరాజుల బాబు పండుగలలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్ పాల్గొని రాజుల బాబు అన్న సమారాధన ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రతి ఏటా ఈ ప్రాంతంలో ఇలా గడపడం చాలా సంతోషాన్నిస్తుందని ఎమ్మెల్యే పర్వత తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన ఎమ్మెల్యే పర్వతకి నాయకులకు,కార్యకర్తలకు తిరుమాలి గ్రామ ప్రజలకు సర్పంచ్ సూతి వీర కృష్ణప్రసాద్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బదిరెడ్డి గోవింద్,జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ,నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,మండల కన్వీనర్ అదపా పార్థ సారథి,మండల కో ఆప్షన్ సభ్యులు పసల నాగేశ్వరరావు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణ రావు,పెద్దనాపల్లి ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,సోమవరం వైస్సార్సీపీ నాయకుడు సూతి శ్రీను,వైస్సార్సీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, జువ్విన వీర్రాజు,యర్రవరం సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు తో పాటు మండల పరిధిలోని సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,నగర పంచాయతీ కౌన్సిలర్లు,మండల సోషల్ మీడియా సభ్యులు సూతి ప్రసన్న,నాగబాబు తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబు సమక్షంలో రామవరం వైసిపి పంచాయతీ వార్డ్ మెంబర్ మండపాక వెంకటేశ్వరరావు టిడిపిలో చేరిక



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 16: స్థానిక కాకినాడ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశ వేదిక వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రామవరం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మణికంఠ ఎంటర్ప్రైజెస్ అధినేత మండపాక వెంకటేశ్వరరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువ వేసి టిడిపి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేస్తుంది ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుంది. అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించామని కానీ పార్టీ జెండా మోసిన వారిని పక్కన పెడుతున్నారని పార్టీ కోసం కష్ట పడిన వారికి గుర్తింపు లేదని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నామని నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలుగుదేశం పార్టీ నాయకులు దాట్ల రమేష్, మండపాక శ్రీ బాబు, దాట్ల సుబ్బరాజు, సిహెచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కారాగారాన్ని సందర్శించిన జడ్జ్ కె.ప్రత్యూష కుమారి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి స్థానిక ప్రత్యేక మహిళా కారాగారాన్ని సందర్శించారు. అక్కడున్న వసతులను పరిశీలించిన అనంతరం ఖైదీలతో మాట్లాడారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి, క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల జీవితంలో విలువైన వాటిని ఎలా కోల్పోతారని, కుటుంబ బాంధవ్యాలు ఏ విధంగా దెబ్బతింటాయని వివరించారు. న్యాయ మార్గంలో జీవించడం వల్ల గౌరవంతో పాటు ఇతరులకు నష్టం వాటిల్లే పరిస్థితులు రావని వారికి చెప్పారు. పరివర్తన చెంది మంచి మనుషులుగా, బాధ్యత గల పౌరులుగా మారాలని అన్నారు. న్యాయ పరమైన సమస్యలు, సందేహాలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# కోటప్పకొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): ఈనెల 18వ తారీఖున కోటప్పకొండ లో నిర్వహిస్తున్న మహాశివరాత్రి వేడుకలకు 25 నుండి 30 లక్షల మేర భక్తులు రానున్నారని తదనుగుణంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని శివ శంకర్ లో తేటి పేర్కొన్నారు. గురువారం స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కోటప్పకొండ మీద ఆలయం ప్రాంగణంలో 40 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన రేకుల షెడ్డు ను, 47 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన డార్మెటరీ అదేవిధంగా సుమారు రెండు కోట్ల వ్యయంతో త్రికోటేశ్వర స్వామి నిత్యాన్నదాన మండపములను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు లు చేయడం జరిగిందని అదేవిధంగా నరసరావుపేట నుండి మరియు చిలకలూరిపేట నుండి వచ్చే ప్రభలకు ఎటువంటి అంతరాయంతో అడగకుండా ఉండేలా రోడ్ల మరమ్మతులు చేయడం జరిగింది అన్నారు. గత తిరునాళ్లలో జరిగిన చిన్న చిన్న సమస్యలను అధిగమించి మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మంత్రుల మరియు ఆలయ ఈవో సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాల ను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.. ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం బ్రహ్మకుమారి ఈశ్వరి సమాజ సౌజన్యంతో దేశంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాల నమూనాలను సేకరించి ప్రజల దర్శనార్థం ఆధ్యాత్మిక చింతన పెంపొందించేలా ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం అయ్యేలా చూడాలి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు ప్రశాంతంగా మనస్ఫూర్తిగా దేవదర్శనం చేసుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం విశాలంగా రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రబల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొండపైన భక్తుల కోసం రెండు లక్షల వాటర్ ప్యాకెట్లు లక్ష మధ్యకు ప్యాకెట్లు, బిస్కెట్లు, పాలు వంటివి ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పిదప ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రసాదాన్ని వివరణ చేశారు అనంతరం కోటప్పకొండ క్రింద జలవిహార్ వద్ద కపిలివాయి విజయ్ కుమార్ జ్యువలరీ, వేదాంత హాస్పిటల్స్, శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఐదు లక్షలతో ఏర్పాటుచేసిన లక్ష్మీ విజయం కళావేదిక ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డి ఆర్ డి ఎ పి డి బాలు నాయక్, సాంఘిక సంక్షేమ అధికారి ఓబుల నాయుడు, మండల రెవెన్యూ అధికారి రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు తొలుత జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆలయ ఈవో వేమూరి గోపి తో కలిసి దర్శి ప్రజల దర్శనార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. అవసరమైన చోట గుర్తింపు బోర్డులు పెట్టాలని సూచించారు..

## కళా సాహిత్య సాంస్కృతిక రంగాలు అభివృద్ధి చెందినప్పుడే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుంది



గుంటూరు ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: కళా సాహిత్య సాంస్కృతిక రంగాలు అభివృద్ధి చెందినప్పుడే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని, రాష్ట్ర వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం బెల్లంకొండ గ్రామంలో ప్రముఖ నాదస్వర విధ్వంసులు పుల్లలచెరువు నారాయణ సంతాప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు , ఆంధ్ర రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువై దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కళా రంగంలో కూడా ఉన్నత కులాలే సంగీత కళాశాలలో పనిచేస్తూ వేలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని ,బడుగు బలహీన వర్గాల కళాకారుల ఆదుకోలేకపోవటం, దురదృష్టకరమన్నారు .ప్రతి జిల్లాలో సంగీత కళాశాలలను ఏర్పాటు చేసి అంతరించి పోతున్నటువంటి కళా రంగాన్ని కాపాడుకోవాల్సిన అటువంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడు కేరళ గుర్తింపు పొందిన కళాకారులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని , మన రాష్ట్రంలో మూడు వేలు ఇవ్వడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో కళాకారులపై అధ్యయనం చేసి వారికి మెరుగైన జీవనాన్ని అందించేందుకు స్థానిక శాసనసభ్యులు నంబూరి శంకర్రావు కు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కొద్ది రోజుల్లో వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంగీత కచేరి నిర్వహించి సభలో నాదస్వర విద్వాంసులు చెరుకూరి సత్యనారాయణ చెరుకూరి గణేషు డోలు మస్తాన్ శ్రీను వాసరావు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరి దొండపాటి నాగార్జున , కృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఫిబ్రవరి16( ప్రజాపాలన ప్రతినిధి) : పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ భవనం పద్మలీల ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే కిలారి పాల్గొని గడపగడపకు కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై సమావేశంలో మండిపడ్డారు. మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఉపాధి నైపుణ్యం సాధించాలి




నరసాపురం, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక వై.ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి సెంటర్, మీరా అజీజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్సులో వై.ఎన్ కళాశాలకు చెందిన 40 మంది డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు పాల్గొని కోర్సు పూర్తిచేసిన సందర్భంగా గురువారం ముగింపు కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏ.పి.వి అప్పారావు అధ్యక్షత వహించగా డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, న్యూఢిల్లీకి చెందిన డాక్టర్ షేక్ సులేమాన్ లు విశిష్ట అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు తగు సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడకు చెందిన కార్పొరేట్ ట్రైనర్ చిలుకూరి విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ షేక్ సులేమాన్ మాట్లాడుతూ ఈ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, నేటి ఉపాధి అవకాశాలలో తగిన నైపూణ్యం కొరవడుతున్నదని కావున విద్యార్థులు నైపుణ్యం సాధించి తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. ఈ కోర్సు చేసిన విద్యార్థులకు త్వరలో తగిన ఉపాధిని చూపిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుతో పాటు ఉపాధి నైపుణ్యం నేర్చుకొని తమ భవిష్యత్తుకు పునాది చేసుకోవాలని హెచ్ ఆర్ డి సెంటర్ ద్వారా ఉపాధి నైపుణ్య కల్పన అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, అధ్యాపకుడు మహమ్మదున్నిషా, సిహెచ్ రవి, డాక్టర్ పి. వెంకటసుబ్బారావు, ఐ. ప్రభాకరరావు, ఎస్ సోమశేఖర్, డాక్టర్ కె ఎస్ వి రంగారావు, పి. మారుతీరావు, పి మౌనిక, కె..కుమార్, కె. చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం నందు శివరాత్రి పండుగ నేపథ్యంలో బందోబస్తు

బాపట్ల జిల్లా ఎస్పి వకులు జిందాల్ ఐపిఎస్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 16: అమర్తలూరు మండలం గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం నందు శివరాత్రి పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పార్కింగ్ ప్రదేశాలను, భక్తులు ప్రవేశ క్యూలైన్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాముశివరాత్రి పండుగ సందర్భంగా విచ్చేసే భక్తులకు పటిష్ట భద్రత.500 మంది పోలీస్ సిబ్బంది, అధికారులతో పటిష్ట బందోబస్తు.బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఏర్పాటు చేయడం జరిగింది.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన చైర్ పర్సన్



నరసాపురం, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) : నిరుపేద కుటుంబాలకు చెందిన బాల, బాలికలు పేదరికం కారణంగా విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు అన్నారు. గురువారం స్థానిక ఒకటవ వార్డు శ్రీహరిపేట మునిసిపల్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను చైర్ పర్సన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఉండాలనే లక్ష్యంతో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు నిఘా ఉంచామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యా ప్రణాళికలపై ప్రధానోపాధ్యాయులుకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వార్డు కౌన్సిలర్ సోమరాజు దుర్గా భవాని భరత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 16బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నాగరాజు పాలెం గ్రామం లో నూతనంగా నిర్మించిన రామాలయం లో జరిగిన విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల అనంతరం జరిగిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మస్తాన్ బి, బాపట్ల నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, యాజలి వైసీపీ ఇంఛార్జి పేరాల సురేష్, వైసీపీ సీనియర్ నాయకులు మందపాటి పరమానంద కుమార్, ఆట్ల అయ్యప్ప రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శివారెడ్డి, లక్ష్మారెడ్డి, బొలయపాలెం వైసీపీ నాయకులు భాను మరియు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నవరత్నాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలని ఆశయంతో జగన్ శ్రమిస్తున్నారు



గుంటూరు ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నవరత్నాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలని ఆశయంతో అహర్నిశలు పనిచేస్తూ, పథకాలలో ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో వేస్తున్నారని అందుకే ఆ పథకాలకు ప్రజాదరణ విపరీతంగా వస్తుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ముస్తఫా అన్నారు. గురువారం పట్టణంలోని 55 డివిజన్లో బుచ్చయ్య తోట ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డివిజన్ కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ అయినశెట్టి కనక దుర్గారావు శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని తెలుసుకొని, వారికి ఇంకా మరింత చేరువుగా పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించే విధంగా పాఠశాలలను పునర్నిర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు తరగతి గదులను పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూరి ఫాతిమా డివిజన్ కన్వీనర్ పులిపర్తి రమణయ్య వై ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు స్వామి బూతుపరులు పెద్ద ఎత్తున పాల్గొనికార్యక్రమాన్నిజయప్రదం చేశారు.

## ప్రభుత్వ అసమర్థతతోనే మహిళలపై దారుణాలు



నరసాపురం, ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి) :తాడేపల్లి కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ వినియోగం విచ్చలవిడిగా పెరగడం, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలకు యువతను బానిసల్ని చేయడం వల్లే మహిళలపై అత్యాచారాలు పెరిగాయని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో ఆంధురాలైన యువతిని గంజాయి, బ్లేడ్ బాచ్ అత్యంత కిరాతకంగా వేధించి హతమార్చడం జగన్ రెడ్డి అసమర్థ పాలనకు, శాంతి భద్రతల వైఫల్యానికి నిదర్శనం కాదా అని ఆమె ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలనే మహిళలపై నేరాలు పెరిగి పోతున్నాయిని ముఖ్యమంత్రి కట్టుదిట్టమయిన భద్రత మధ్య ఉంటే సరిపోతుందా రాష్ట్రంలో మహిళలకు రక్షణ అవసరం లేదా తన ఇంటి సమీపంలో ఇంత దారుణం జరిగినా ముఖ్యమంత్రి, డిజిపి ఎందుకు స్పందించలేదని హోం మంత్రి కూడా సరియైన రీతిలో స్పందించ లేదని ఆమె విమర్శించారు. మద్య నిషేధంపై మాటతప్పిన జగన్ రెడ్డి డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువతను బానిసల్ని చేయడం వల్లనే మహిళలపై అత్యాచారాలు పెరిగి పోతున్నాయని మహిళలకు కష్టమొస్తే గన్ కంటే ముందు జగన్ వస్తాడన్న రోజా ఎక్కడని ఆమె ప్రశ్నించారు. స్వతహాగా నేరస్థుడయిన జగన్ రెడ్డి తన పార్టీలో నేరస్తులకు, రేపిస్టులకు రాజకీయ పునరావాసం కల్పిస్తున్నారని అతని మెప్పు పొందాలంటే బరితెగించాలనే అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు రాబట్టే అరగంట, గంట, న్యూడ్ వీడియోలతో పోరంబోకులు పెట్రేగి పోతున్నారని విమర్శించారు. ఆడ బిడ్డలకు అండగా నిలవాల్సిన మహిళా కమిషన్ వైసిపి అనుబంధ సంస్థగా మారిందని ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసిపి అధికార ప్రతినిధిగా వ్యవహరించడం దుర్మార్గమని ఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసహాయం ప్రకటిస్తే మహిళా కమిషన్ బాధ్యత తీరిపోయినట్లా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికయినా జగన్ రెడ్డి నిర్లక్ష్యం వీడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న కిరాతకుల్ని శిక్షించడం ద్వారా మరోసారి ఇలాంటి దారుణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో మహిళల చేతుల్లో పరాభవం తప్పదని డాక్టర్ రాజలక్ష్మి స్పష్టం చేశారు.

## కోటప్పకొండలో నిత్య అన్నదాన మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ శివ శంకర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): కోటప్పకొండ పై త్రికోటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు గత కొంత కాలం నుంచి నిత్యాన్నదాన కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి భక్తులు విశేషంగా రావడం జరుగుతుంది. అన్నదాన మండపాన్ని నిర్మించేందుకు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ఆలయ అధికారి వేమూరి గోపి సంకల్పించారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన తేళ్ల శ్రీధర్ తేళ్ల సుధీర్ లను గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని సంప్రదించగా వారు సుముఖత వ్యక్తం చేస్తూ అన్నదాన మండపాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. నేడు ఏకాదశి పురస్కరించుకొని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ వారి చేతుల మీదుగా దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు షెడ్ నిర్మాణం, టోర్నమెంటరీ రూమ్స్, గెస్ట్ హౌస్ రూమ్స్, నిత్య అన్నదాన మండపం పలు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కాకాని గ్రామంలో ప్రభ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రాక్టర్ నడిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో ఒక వైపు దోపిడీ... మరోవైపు దౌర్జన్యాలు

### నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు 31వ వార్డులో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం



పల్నాడు జిల్లా నరసరావుపేట ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి):రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒకవైపు దౌర్జన్యాలు మరోవైపు దోపిడీలు జరుగుతున్నాయని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఘాటుగా విమర్శించారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక 31వ వార్డులో బుధవారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డా. చదలవాడకు వార్డు ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. చదలవాడ అరవింద బాబు పాల్గొని వార్డులోని ప్రజల సమసలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో దోపిడి, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మట్టి మాఫియా, రేషన్ మాఫియా, మద్యం మాఫియాతో ప్రజలను నిలువున దోచుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరాచకాలను ఎండగట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. నున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగాళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ శ్రేణులు దాడులకు, హత్యలకు పాల్పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని డా. చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ, మాడక ప్రసాద్, పూజల చౌడయ్య, రవి, షేక్ బాజీ, ఎస్. వి. ఆర్, చలపతిరావు, బాషా, బాబు, దాన్నే శంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల నుండి హారతులు అందుకుంటున్న ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



కంచికచర్ల ఫిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోనిపరిటాల గ్రామంలోగడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక ఎ మ్మెల్యే మొండితోక జ గన్మోహన్ రావు పలు గృహా లను సందర్శించారు ఈ సందర్భంగా పలువురు ప్రజ లు ఆయనకు శాలువాల తో హారతులతో సత్కరిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పా లకులు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి మోసం చేస్తే . ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని ఆ వివరాలతో ప్ర జల ముందుకు సగర్వంగా వస్తున్నామన్నారు , గతం లో ఏ పాలకులు మీ కుటుంబానికి మేము చేసిన సా యం ఇది అని కరపత్రాలు ముద్రించి ఇచ్చిన దాఖలా లు లేవని -ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం మేము చేస్తున్న మంచిని -అందిస్తున్న పాల నను తెలిసేలా ప్రతి ఏటా కరపత్రాలు ముద్రించి మరీ ప్రజల ముందుకు పంపుతున్నారని తెలిపారుఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, జెడ్పి టిసి వేల్పుల ప్రశాంతి రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా ర వీంద్ర, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కం చర్ల పద్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వా లంటీర్లు ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు జన్మదిన వేడుకలు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 16: మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు సుంకర వీరబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోకవరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కర్రి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వీరబాబుకు చిరు సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమ ట్రస్టు ద్వారా చేయూత అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైయస్సార్ సిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, వరసాల ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ మైనర్ బాబు, తోలేటి రాంప్రసాద్ పలువురు అధికారులు పాల్గొని సుంకర వీరబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పడాల వీరభద్రరావు, అలమండ శ్రీనివాసరావు, మద్దాల బ్రదర్స్ రాంబాబు. లక్ష్మణ్. కర్రి . శివరామకృష్ణ. గుల్లంపూడి ఆనంద్, జాజుల సత్తిబాబు, కరాసు శివరామకృష్ణ, ఏలేటి పండు, బాతు ఆనంద్, అల్లాడి సింహాచలం, కాకర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు




## మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని కలిసిన పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్..



పల్నాడు జిల్లా నరసరావుపేట ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఇటీవల పదవీ ప్రమాణ స్వీకారం చేసిన మిట్టపల్లి రమేష్ గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి ని నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన తన గురువుకు కృతజ్ఞతగా ఈరోజు కలిసి చిరు సత్కారం చేసినట్లు మిట్టపల్లి రమేష్ తెలిపారు. కాసు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన ప్రధాన అనుచరుడైన మిత్రుడు మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు కుమారుడు మిట్టపల్లి రమేష్ పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా పదవి స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని తన నేతృత్వంలో పల్నాడు జిల్లా పట్టణీకరణలో ముందు ఉండి శాశ్వతంగా పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ తన ఆశీస్సులు మిట్టపల్లి కుటుంబానికి ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మిట్టపల్లి శేఖర్ వక్కలగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4 వందల బియ్యం బస్తాలు సీజ్ చేసిన అధికారులు



పొన్నూరు ఫిబ్రవరి16( ప్రజాపాలన ప్రతినిధి) : పొన్నూరు శివారు ఎన్నార్ రైస్ మిల్ లో గురువారం అర్బన్ సీఐ. బాబి, పొన్నూరు సివిల్ సప్లై అధికారిణి భువనేశ్వరి ముక్కుమ్మడిగా దాడులు నిర్వహించారు. మిల్లులో అనధికారికంగా ఉన్న 4 వందల బియ్యం బస్తాలను గుర్తించారు. రేషన్ బియ్యం గా అనుమానిస్తున్న అధికారులు మిల్లు యజమాని వెంకటస్వామి ని విచారించగా పొంతనలేని సమాచారం ఇవ్వటంతో అధికారులు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టిన సీఐ కే.సతీష్




నందిగామ ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధిఅంబా రుపేట వై జంక్షన్ వద్ద మిట్ట మధ్యాహ్నం ఎండను సై తం కూడా లెక్కచేయకుండా ప్రయాణికు లు భద్రత ధ్యేయంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా క్రేన్ సహా యంతో సిఐ సతీష్ ఎస్ఐ పండు దొర పోలీస్ సిబ్బం ది తో కలిసి సిమెంట్ డివైడర్లు దగ్గరుండి రోడ్డుకు ఇ రువైపులా ఏర్పాటు చేశారు అదేవిధంగా రోడ్డు మర మ్మత్తులు చేయించారువాహనాలకు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణికుల రక్షణ కోసం కార్మికుల్లా మారిన సిఐ సతీష్ పోలీస్ సిబ్బంది సేవల కు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, రోడ్డుపై వెళ్తున్న వా హనదారులు ఆగి మరి రోడ్డు డివైడర్లు ఏర్పాటు చే స్తున్న సిఐ సతీష్ కు అభినందనలు తెలిపారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి మహా కుంభాభిషేకంలో అంబేద్కర్ స్టార్ కృష్ణ



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి: పాపానాయుడుపేటలో నూతనంగా వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా అభిషేకం మహోత్సవంలో భాగంగా అంబేద్కర్ స్టార్ కృష్ణ దంపతులు పాల్గొన్నారు18వ తేదీ మహాశివరాత్రి రోజు పర్వదినాన అన్నదానముకు విరాళంగా 11,111 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శివుని ఆశీస్సులు పొందగలరని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మంచాల చంద్రశేఖర్



నందిగామ ఫిబ్రవరి 16 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని శాసనమండలి సభ్యుల కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ని నంది గామ వైసిపి మండల పార్టీ కన్వీనర్ గా నూతనంగా ఎంపికైన మంచాల చంద్రశేఖర్ మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతోసత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు - కార్యకర్తలను, సచి వాలయ కన్వీనర్లు, గృహ సారథులను కలుపుకొని స మన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చే యాలని సూచించారు, రానున్న ఎన్నికల్లో వైయ స్సా ర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో రాఘవపురం గ్రామ స ర్పంచ్ పెసరమల్లి సురేష్, మండల పార్టీ మాజీ కన్వీ నర్ శివ నాగేశ్వరరావు, పలువురు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు

## పెళ్లికానుకతో ఆడబిడ్డలకు అండగా నిలుస్తాం...

### చింతలపూడి విజయ్ కుమార్ దంపతులు



పిడుగురాళ్ల...ఫిబ్రవరి16...ప్రజాపాలన... ప్రతినిధి... నియోజకవర్గంలో కొత్తగా పెళ్లి చేసుకుంటున్న ఆడబిడ్డలకు చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ అండగా వుండి వధువుకు కల్యాణ కానుకని అందించి అండగా నిలుస్తామని చింతలపూడి విజయ్ కుమార్ యమున దంపతులు తెలిపారు. పిడుగురాళ్ల లోని ఇందిరమ్మ కాలనీలో గురువారం పేరుపోగు రాజారావుఎమెలమ్మ దంపతుల కుమార్తె స్వాతి కి చింతలపూడి బ్రదర్స్ లో ఒకరైన విజయ్ కుమార్ యమున దంపతులు కల్యాణ కానుక కిట్ ని అందించారు. ఈ సందర్భంగా బంగారపు ఉంగరం, చీర, తదితర వాటిని స్వాతికి ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం పెళ్లికూతురు స్వాతి మాట్లాడుతూ తన వివాహం సందర్భంగా పెళ్లికానుకని ఒక అన్నయ్య ల ఇవ్వడం ఆనందంగా వుందని అన్నారు అనంతరం చింతలపూడి బ్రదర్స్ కు ధన్యవాదాలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి భయపడుతున్న అధికార వైసిపి ప్రభుత్వం

### ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మేళం మధుబాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఫిబ్రవరి 16 (ప్రజాపాలన ప్రతినిధి): బీజేపీ తోనే రాజధాని అమరావతి సాధ్యంలి: లినరసరావుపేట రూరల్ మండల అధ్యక్షుడు సిహెచ్ సిహెచ్ సత్యనారాయణ పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ మండలంలోని ఇస్సపాలెం గ్రామంలోని మండల అధ్యక్షుని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేళం మధుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సారధ్యంలో భారతీయ జనతా పార్టీ పుంజుకోవడాన్ని, ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక, నిన్న అమరావతిలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడాన్ని వైసిపి ప్రభుత్వం, పెదకూరపాడు వైసిపి నాయకులు ఓర్వలేక భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాలని, ఆటంకం కలిగించాలని చూడటం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. తేదీ 14-02-2023 మంగళవారం కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి అధికారిక పర్యటన నిమిత్తం భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అమరావతిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ లను మాత్రమే పక్షపాత వైఖరితో స్థానిక ఎమ్మెల్యే నంబూరి శంకర రావు పంచాయితీ, ఎండోమెంట్ అధికారుల అండతో అక్రమంగా తొలగింప చేయడాన్ని పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటువంటి నీచ రాజకీయాలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. రాష్ట్రం లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో వైసిపి ని చిత్తు చిత్తుగా ఓడించి భారతీయ జనతా పార్టీ విజయ బావుటా ఎగుర వేస్తుంది అని పల్నాడు జిల్లా ఎస్సీ మోర్చా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా ఉపాధ్యక్షుడు(%జుఇ%: నరసరావుపేట అసెంబ్లీ ప్రోగ్రాం కన్వీనర్) మేడికొండ సత్యానంద బాబు, రొంపిచర్ల మండల అధ్యక్షులు అంజనా రెడ్డి, నరసరావుపేట రూరల్ మండల అధ్యక్షుడు సిహెచ్ సిహెచ్ సత్యనారాయణ, బిజెపి నాయకుడు శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ ఆర్మీల పని చేయాలి



శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జై ఆర్మీ విద్యార్థులందరూ ఆర్మీల పని చేయాలని "జై భీమ్ ఆర్మీ "వ్యవస్థాపకులు 'పులి శ్రీకాంత్' పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళహస్తీశ్వర బ్రహ్మోత్సవాలకు జై ఆర్మీ విద్యార్థులందరూ శివుని సన్నిధిలో, భక్తులందరికీ సేవ చేయాలనే దృక్పథంతో, సేవా భావంతో, క్రమశిక్షణగా మెలిగి బ్రహ్మోత్సవాలను ఘనవిజయం గా ఇప్పించుటలో నడిపించుటలో మీ ప్రాధాన్య ఎక్కువ ఉండాలని, మరియుపోలీస్ శాఖ వారికి అండగా పనిచేయాలని తెలియ చేస్తూ ఆ శివుని అనుగ్రహం మీకు ఎల్లవేళలాఉంటుందని తెలిపారు.

# విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా తయారు కావాలి: కలెక్టర్ హిమాన్షు శుక్లా



అంబాజీపేట ఫిబ్రవరి16 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న బాల శాస్త్రవేత్తలు వివిధ సైన్సు అంశాలపై రూపొం దించిన సైన్స్ ప్రాజెక్టుల జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లలో సైన్స్ పై అవగాహన పెంపొం దించడం తోపాటు భావి శాస్త్రవేత్త లుగా ఎదిగేందుకు రెండు రోజుల పాటు జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిం చడం జరుగుతోందన్నారు. విద్యార్థినీ విద్యార్థుల ఆలోచనకు రూపం ఇచ్చి సృజనకు అవకాశం కల్పించాలన్నా రు. అందులో భాగంగా వైజ్ఞానిక ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నారు. పర్యావరణ అనుకూల పదార్థాలు, ఆరోగ్యం- పరిశుభ్రత, సాఫ్ట్వేర్ యాప్స్, పర్యావరణం వాతావరణంలో మార్పులు, గణిత నమూనాలు అనే అంశాలపై పోటీలు ప్రదర్శన నిర్వ హించారు. జిల్లాలోని అన్ని పాఠ శాలల వేదికగా స్థానిక%శీ%గా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతోంద న్నారు. ప్రతి అంశం నుంచి ఒక్కొక్క అత్యుత్తమ ప్రాజెక్టును ఎంపిక చేశారన్నారు వివిధ అంశాల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ప్రాజెక్టులను జిల్లా స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక య్యాయన్నారు ఈ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన,జాతీయ స్థాయి లో కూడా రాణించాలని.పోటీతత్వం మంచి స్ఫూర్తితో ఈ ఏడాది నిర్వ హించే పోటీలలో సత్తా చాటాలనే లక్ష్యంతో విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. మేధస్సుకు పదును పెట్టడానికే వైజ్ఞానిక సదస్సులు దోహదపడతాయని తెలిపారు రోజురోజుకూ వాతావరణంలో కాలుష్యం పెరిగిపోతుందని దీనిని నియంత్రించకపోతే భావితరా లకు ముప్పు తలెత్తే అవకాశం ఉందని వీటిని ఎలా నియంత్రించాలనే అంశంపై విద్యార్థుల నుంచి వచ్చే సూచనలు మేలు చేకూరే విధంగా ఉన్నాయన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ నైపుణ్యాలను మెరుగు పరచుకుంటేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సాఫ్ట్వేర్, యాప్స్ అంటే ప్రాథమిక స్థాయిలో అవగాహన కలుగుతోందని.వీటితో నూతన ప్రాజెక్టులను ఎలా రూపొందించుకోవాలనే ఆలోచన శక్తి పెరుగుతోందన్నారు. సృజన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఈ ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. జిల్లా స్థాయి ప్రదర్శన నుంచి ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తూ. సైన్స్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని. జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని, మేధస్సుకు పదును పెట్టడానికే విద్యా వైజ్ఞానిక సదస్సులు ఉపకరి స్తాయని, నేటి ఆధునిక పోకడలకు, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ఆలోచన, విషయపరి జ్ఞానంపై తార్కిక వివేచన పెంచేలా సైన్స్ బోధన ఉండాలన్నారు. విద్యా ర్థుల్లోని సృజనాత్మకత వైపుణ్యా లను వెలికి తీయడానికే ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తోందని, మంచి ప్రాజెక్టులను రూపొందించి బంగారు పతకాలు సాధించి జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలన్నారు తరగతిగదికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థుల ఆలోచన. విధానాన్ని పెంపొందించేందుకు పోటీలు దోహదపడతాయన్నారు. చిన్ననాటి నుంచే పర్యావరణంపై బాలబాలికలకు మంచి అవగాహన పెంపొందించుకు నేందుకు. మంచి పౌరులుగా ఎదిగేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. సమాజాభివృద్ధి, పర్యావరణ హితం, భవిష్యత్తు తరాలకు మేలు చేకూరేలా మంచి ప్రాజెక్టులను రూపొందించడంపై దృష్టి పెట్టాలన్నారు సైన్స్ ఫెయిర్ నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు పదేపదే చదవడం రాయడం కన్నా ఒకసారి ప్రాక్టికల్ గా చేస్తే ఆ యొక్క అంశం క్షుణ్ణంగా అర్థం అవుతుందన్నారు దీంతో ఆలోచన శక్తి పెరిగి నూతన ఆవిష్కరణలు రూపొందించే స్థాయికి ఎదుగుతారన్నారు తొలుత జిల్లా కలెక్టర్ నోబెల్ బహుమతి గ్రహీత భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూల మాలల అలంకరించి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు బాల శాస్త్ర వేత్తలు ఐదు అంశాలపై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించి ప్రాజెక్టులను పరిశీలించి బాల శాస్త్రవేత్తలను అభినందించారు అదేవిధంగా సైన్స్ ప్రాజెక్టులపై చిత్రీకరించిన రంగవల్లు లను ఆయన పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తరువాత ఎంతో ప్రతిష్టాత్మకంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో జిల్లా లోని 22 మండలాల నుంచి 110 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఉంచా మన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్, ఎంయుడెడ్, మున్సిపల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని. ఈ 110 ప్రాజెక్టులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానా లను ఎంపిక చేస్తామన్నారు. అత్యంత ప్రతిభ కనబర్చిన 10 ప్రాజెక్ట్ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సిఫారసు చేస్తామన్నారు పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రదర్శనలో పాల్గొంటార న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం ముక్కంటి, జిల్లా సైన్సు అధికారి జి.వి. ఎస్.సుబ్రహ్మణ్యం, డీసీఈబీ జిల్లా కార్యదర్శి బి. హనుమం తరావు, డీవైఈఓ పి. సాల్మన్ రాజు పాల్గొన్నారు.

## టిడిపి ఓట్లు తొలగించేందుకు కుట్ర





పల్నాడు జిల్లా. వినుకొండ. ఫిబ్రవరి 16 (ప్రజా పాలన ప్రతినిధి): ఈపూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 2600 ఓట్లు తొలగించేందుకు వైసిపి నాయకులు కుట్ర చేస్తున్నారని, సక్రమమైన ఓట్లను తొలగిస్తే అటువంటి అధికారులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు హెచ్చరించారు. ఓట్ల తొలగింపు ప్రయత్నాన్ని ఖండిస్తూ గురువారం మండల టిడిపి అధ్యక్షులు తీరుమలశెట్టి బాలయ్య ఆధ్వర్యంలో ఈపూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ మండలంలో టిడిపి, టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రయత్నం దుర్మార్గమని, అటువంటి ఓట్లు తొలగిస్తే మండల కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుని హక్కు అని, అక్రమంగా ఓట్లు తొలగిస్తే చట్ట పరంగా బాధ్యులు కాక తప్పదని అన్నారు.ఈ సందర్భంగా ఈపూర్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ధర్నా కార్యక్రమంలో మండలంలోని 18 పంచాయతీల టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీ ఆయినల కోటేశ్వరరావు,కాట%శీ% కోటేశ్వరరావు,సర్పంచ్ లు శ్రీనివాస్ రావు,మల్లిఖార్జున రావు,సుబ్బయ్య,యూనిట్ ఇంఛార్జి లు, వీరంజి నేయులు,శ్రీకాంత్,నాయకులు అబ్బూరి శ్రీని వసరావు,నూతక్కి వెంకయ్య, ఏడు కొండలు, ప్రశాంత్ మోషే,ప్రసాద్,కోటేశ్వర రావు, కసరా గడ్డ వెంకట రామయ్య,గంట ఆంజనేయులు,నాగేశ్వరావు, వెంకటేశ్వర రెడ్డి, కట్టా వేణు,రాఘవ య్యా, తది తరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు 3000 పెన్షన్ ఇచ్చింది చంద్రబాబే



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 16: స్థానిక కాకినాడ రోడ్ లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వక్కన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి కాకినాడ జిల్లా టిడిపి జ్యోతుల నవీన్ లకు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను వివరించిన కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతు ల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర. ఈ సందర్భంగా అప్పన్నదొర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విభిన్న ప్రతిభవంతులకు 3000 పెన్షన్ వచ్చేదని అదే పెన్షన్ ఇప్పటికీ ఇస్తున్నారు తప్ప ఒక్క రూపాయి కూడా పెంచలేదని ధరలు మాత్రం అధికంగా పెంచి దివ్యాంగుల బతుకులలో చీకటి నింపారని గత ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు యూనిట్ కి రూపాయి 25 పైసలు వసూలు చేస్తే ఈ ప్రభుత్వంలో యూనిట్ మూడున్నర చేసి విద్యుత్తు బిల్లులు అధికంగా వచ్చాయని పెన్షన్ లు తొలగించుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులు, వివాహ ప్రోత్సాహకాలు నిరుద్యోగులకు ఉపాధి కోసం ఇచ్చే బ్యాంకు రుణాలు ఈ ప్రభుత్వంలో మర్చిపోయిందని మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే విభిన్న ప్రతిభవంతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గాదెలపాలెం గ్రామ వైసిపి అధ్యక్షులు పంచాయతీ వార్డ్ మెంబర్ రత్నం యేసు టిడిపిలో చేరిక



గోకవరం ప్రజా పాలన ఫిబ్రవరి 16: హెచ్ పి పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటుచేసిన జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృస్థాయి సమావేశంలో గోకవరం మండలం గాదెలపాలెం గ్రామ వైసిపి అధ్యక్షులు పంచాయతీ వార్డ్ మెంబర్ ఇజ్జన యేసు రత్నం టిడిపి లో చేరారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువా వేసి తెలుగుదేశం పార్టీ లోకి సాదరంగా స్వాగతించారు. సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ రాష్ట్రంలో సైకో ప్రభుత్వం పోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తులే ఆ పార్టీని వదిలేస్తున్నారని దానికి నిదర్శనం గాదేల పాలెం గ్రామానికి చెందిన వైసిపి పార్టీ గ్రామ అధ్యక్షుడు పంచాయతీ వార్డు నెంబరు ఏసురత్నం అని అన్నారు. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గల్లా కృష్ణ, నియోజవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు యర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేలంకలో దేవరమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వేంచేసియున్న ఎరికిరెడ్డి వంశస్థుల ఇలవేల్పు శ్రీ దేవరమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఎరికిరెడ్డి కుటుంబీకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.వివిధ రకాల వేషాధారణలతో,తీన్మార్ డప్పులతో గ్రామ పుర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం,భజనలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నాలుగు రోజులు పాటు నిర్వహించి ఐదవ రోజు భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలో నాయకులు, గ్రామ ప్రజలు హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దేవరమ్మ తల్లి చల్లని చూపుతో గ్రామ ప్రజల అందరూ సుభిక్షంగా ఉన్నారని, ఆ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఏటా ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ,గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసామని తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దేవరమ్మ తల్లి అమ్మవారు ప్రసిద్ధి చెందారని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అందరికీ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అమ్మవారి అన్న ప్రసాదం అందేలా అన్నదాన ఏర్పాట్లు చేశారు.

# 'సార్' హిట్ అయితే మరిన్ని బహుభాషా సినిమాలు ఖాయం



తెలుగు సినిమా కు ఉన్న క్రేజ్ మరియు మార్కెట్ నేపథ్యంలో ఇతర భాషల హీరోలు తెలుగు సినిమా ల్లో నటించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అందులో భాగంగానే తమిళ సూపర్ స్టార్ విజయ్ వారసుడు సినిమా వచ్చింది.. అంతే కాకుండా శివ కార్తికేయన్ నటించిన ప్రిన్స్ వచ్చింది. రేపు ధనుష్ నటించిన సార్ కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ తమిళ హీరోలు తెలుగు మార్కెట్ నుండి భారీ వసూళు సాధించాలని ఆశ పడ్డారు. విజయ్ మరియు శివ కార్తికేయన్ లకు నిరాశ మిగిలింది. ఇప్పుడు అందరి చూపు ధనుష్ వైపు చూస్తున్నారు. సార్ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి బజ్ క్రియేట్ అయ్యే విధంగా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ధనుష్ రెండు సార్లు హైదరాబాద్ వచ్చి సినిమాను ప్రమోట్ చేయడం జరిగింది. సార్ సినిమా ఎలాగూ తమిళనాట మినిమంగా వసూళ్లు నమోదు చేస్తుంది. హిట్ అయితే భారీగా వసూళ్లు రాబట్టడం ఖాయం. అయితే తెలుగు రాష్ట్రాల్లో మినిమం ఓపెనింగ్స్ కలెక్షన్స్ ను ఈ సినిమా ఫలితం తో సంబంధం లేకుండా రాబట్టాల్సి ఉంది. సినిమాకు చేసిన ప్రమోషన్ మినిమం కలెక్షన్స్ రాబట్టడం లో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయి. ధనుష్ సార్ సినిమా మంచి ఓపెనింగ్స్ రాబట్టి పాజిటివ్ టాక్ దక్కించుకుని లాంగ్ రన్ లో భారీ గా వసూళ్లు రాబడితే ముందు ముందు తెలుగు లో పర భాష హీరోలు పలువురు నటించే అవకాశాలు ఉన్నాయి. సార్ ఫలితం తారు మారు అయితే ముగ్గురు హీరోలు తెలుగు లో ప్రయత్నించి విఫలం అయ్యారు కనుక ఇప్పట్లో ఇతర భాషల హీరోలు తెలుగు లో సినిమా చేసేందుకు కాస్త వెనుకంజ వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలుగు తో పాటు తమిళంలో సినిమాలను చేయడం ద్వారా ఆ హీరోలకు అక్కడ ఉన్న క్రేజ్ కలిసి వచ్చి స్థానిక భాష లో భారీగా వసూళ్లు నమోదు అవ్వడం జరుగుతుంది. ఇక తెలుగు లో కూడా మంచి వసూళ్లు నమోదు చేసుకుంటే అదనం అన్నట్లుగా భావిస్తున్నారు.

# మెగా కనుసన్నల్లో తేజ్ విరూపాక్ష..!



మెగా ఫ్యామిలీ నుంచి వచ్చి హీరోగా సక్సెస్ అయిన సాయి ధరం తేజ్ ఈమధ్య కెరీర్ లో వెనకపడ్డాడు అన్న మాట వాస్తవమే అని చెప్పొచ్చు. మారుతి దర్శకత్వంలో వచ్చిన ప్రతి రోజు పండగే తర్వాత సోలో బ్రతుకే సో బెటర్ రిపబ్లిక్ రెండు సినిమాలు నిరాశ పరిచాయి. ముఖ్యంగా రిపబ్లిక్ సినిమా టైం లో సాయి ధరం తేజ్ కి యాక్సిడెంట్ అవడం దాదాపు కోమా స్టేజ్ నుంచి బయట పడటం లాంటివి కెరీర్ పై ఎఫెక్ట్ పడేలా చేశాయి. ఇక ప్రస్తుతం సాయి ధరం తేజ్ విరూపాక్ష సినిమా చేస్తున్నాడు. సుకుమార్ అసిస్టెంట్ కార్తీక్ దండు డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా టీజర్ సినిమాపై క్రేజ్ వచ్చేలా చేసింది. సుకుమార్ కథ అందించిన ఈ సినిమా సాయి ధరం తేజ్ కెరీర్ కు చాలా ఇంపార్టెంట్ అందుకే మెగా ఫ్యామిలీ కూడా ఈ సినిమాపై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమా అటు ఇటైతే తేజ్ కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉంది అందుకే మెగాస్టార్ చిరంజీవి కూడా విరూపాక్ష సినిమా విషయంలో స్పెషల్ కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కథ విన్నప్పటి నుంచి చిరు తేజ్ సినిమాపై ఓ కన్ను వేసి ఉంచారని టాక్. సినిమా ఎలా వస్తుంది.. ఎలా తీస్తున్నారు అన్న విషయంపై కూడా చిరు ఫోకస్ చేస్తున్నారట. మేనల్లుడు కెరీర్ రిస్క్ లో పడకుండా తనకు ఈ సినిమా ఎలాగైనా హిట్ పడేలా చేసేందుకు మెగాస్టార్ కృషి చేస్తున్నారట. ఇక ఈ సినిమా తర్వాత ఎలాగు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో వినోదయ సీతం రీమేక్ లో కూడా సాయి ధరం తేజ్ నటిస్తున్నాడని తెలిసిందే. ఇక ఎలాగు ఆ సినిమాలో పవన్ ఉంటాడు కాబట్టి దాని రేంజ్ వేరేలా ఉంటుంది. ఎటొచ్చి విరూపాక్ష సినిమాతోనే హీరోగా సాయి ధరం తేజ్ సోలోగా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. యాక్సిడెంట్ తర్వాత ఇదివరకు ఉన్నంత దూకుడుగా కనిపించని సాయి ధరం తేజ్ సినిమాలతో అయినా పూర్వ వైభవం తెచ్చుకుంటాడా లేదా అన్నది చూడాలి. విరూపాక్ష ఓ ప్రయోగాత్మక సినిమా కాబట్టి తప్పకుండా మంచి ఫలితం వస్తుందని భావిస్తున్నారు. సినిమాను ఈ ఏడాది సమ్మర్ రిలీజ్ ప్లాన్ చేశారు. మళయాళ హీరోయిన్ సంయుక్త మీనన్ ఈ మూవీలో కథానాయికగా నటించింది.

# పవన్ వినోదయ సీతమ్ డైరెక్ట్ ఎటాక్..!



పవన్ కళ్యాణ్ ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమా షూటింగ్ లో ఉన్నాడు. ఆ సినిమా కాకుండా హరీష్ శంకర్ దర్శకత్వంలో ఉస్తాద్ భగత్ సింగ్ మరియు సాహో సుజీత్ దర్శకత్వంలో ఒక సినిమా ను చేయబోతున్నాడు. ఈ రెండు సినిమాల యొక్క పూజా కార్యక్రమాలు జరిగాయి. రెగ్యులర్ షూటింగ్ గురించి అప్డేట్ రావాల్సి ఉంది. ఆ మూడు సినిమాలు మాత్రమే కాకుండా తమిళంలో హిట్ అయిన వినోదయ సీతమ్ సినిమా యొక్క రీమేక్ లో కూడా పవన్ నటించబోతున్నాడు. ఫిబ్రవరి 14వ తారీకున ఆ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు లాంచనంగా జరిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా ఆ మధ్య ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరిగింది. కారణం ఏంటో తెలియదు కానీ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించలేదు. కొత్త తేదీని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని కొందరు అంటూ ఉంటే మరి కొందరు మాత్రం వినోదయ సీతమ్ సినిమా యొక్క పూజా కార్యక్రమాలు లాంచనంగా నిర్వహించకుండా డైరెక్ట్ షూటింగ్ కు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

# బండ్లన్న కౌంటర్ వేసింది గురూజీకేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కు నటుడు నిర్మాత బండల్ గణేష్ వీరాభిమాని అన్నది తెలిసిందే. ఓ అభిమానిగా కాకుండా అరివీర భయంకరమైన భక్తుడిగా పవన్ నామ జపం చేస్తూ 'దేవరా.. పవరేశ్వరా..పవనేశ్వరా.. నా దేవరా..' అంటూ పవన్ పై తనకున్న అపారమైన భక్తిని ప్రతీ వేదికపై బండ్ల గణేష్ చాటుకుంటూ వార్తల్లో నిలుస్తూ వచ్చిన బండ్ల గణేష్ గత కొంత కాలంగా పవన్ కళ్యాణ్ కు దూరంగా వుంటూ వస్తున్నారు. ఆ మధ్య పవన్ కు బండ్ల గణేష్ దూరంగా వుండటానికి బలమైన కారణం త్రివిక్రమ్ అని వార్తలు వినిపించాయి. ఆ వార్తలని నిజం చేస్తూ బండ్ల గణేష్ దర్శకుడు త్రివిక్రమ్ పై నిప్పులు చెరిగిన ఓ ఆడియో నెట్టింట వైరల్ కావడం.. దాని గురించి అడిగితే ఆ ఆడియో టేప్ నాదే అందులోని మాటలు కూడా నావే అంటూ బండ్ల గణేష్ ఓపెన్ గా చెప్పి షాకిచ్చాడు. దీంతో పవన్ కు బండ్ల దూరం కావడం వెనక త్రివిక్రమ్ వున్నాడని అందరికి క్లారిటీ వచ్చేసింది. ఆ క్షణం నుంచి ఇండైరెక్ట్ గా త్రివిక్రమ్ పై పవన్ తో వున్న అనుబందంపై బండ్ల గణేష్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు పెడుతూనే వున్నారు. బంధాలు శాశ్వతం కాదని ఎవరు ఎప్పుడు ఎలా మారతారో చెప్పలేం అంటూ వేదాంత ధోరణిలో బండ్ల పెడుతున్న పోస్ట్ లు గత కొంత కాలంగా నెట్టింట వైరల్ అవుతూనే వున్నాయి. ఇటీవల పవన్ కళ్యాణ్ కొత్త సినిమాల పూజా కార్యక్రమాల్లోనూ బండ్ల కనిపించలేదు. దీనిపై ఇండైరెక్ట్ గా బండ్ల గణేష్ పోస్ట్ లు పెట్టడంతో అంతా పవన్ నుంచి పిలుపు రాలేదా బండ్లన్న అంటూ నెటిజన్ లు పవన్ అభిమానులు కామెంట్ లు చేశారు. తాజాగా బండ్ల గణేష్ పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. నేరుగా గురూజీ త్రివిక్రమ్ పై పంచ్ లు వేస్తూ బండ్లన్న కామెంట్ లు చేస్తున్నాడని అంతా వాపోతున్నారు. గత కొంత కాలంగా గురూజీపై ఇండైరెక్ట్ గా పోస్ట్ లు పెడుతున్న బండ్ల గణేస్ ఈ సారి డైరెక్ట్ గా తన గురించే అని అర్థమయ్యేలా పోస్ట్ లు పెట్టడం ఆసక్తికరంగా మారింది. 'మోసం చేయాలనుకునే వాడు మేధావిలా నటిస్తాడు.. వంచించాలనుకునేవాడు గురువులా నటిస్తాడు.. కానీ నిజాయితీగా ఉండేవాడు ఎప్పుడు భక్తుడు గానే పొగరుగా ఉంటాడు. అది మీకు నచ్చినా నచ్చకపోయినా..' అంటూ ట్వీట్ చేశాడు. అంటే తను పవన్ కోసం నిజాయితీగా ఓ భక్తుడిగానే పొగరుగా వుంటానని అంటూనే మోసం చేయాలనుకునే వాడు మేధావిలా నటిస్తాడు.. వంచించాలనుకునేవాడు గురువులా నటిస్తాడు' అంటూ త్రివిక్రమ్ ని ఉద్దేశించి బండ్ల గణేష్ సెటైర్ వేసినట్టుగా వుందని పవన్ కళ్యాణ్ అభిమానులే చెబుతున్నారు. 'అంటే ఇప్పుడు త్రివిక్రమ్ గారు గురువుగానూ..మేదావి గానూ నటిస్తున్నారంటావ్' అని కామెంట్ లు చేస్తున్నారు. మరి ఈ కామెంట్ లపై బండ్లన్న ఏమంటాడో.

# ప్రభాస్ స్పీడ్ పెంచాల్సిందే..!



రాధే శ్యామ్ తర్వాత బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తో ఆదిపురుష్ సినిమా చేసిన ప్రభాస్ ఆ సినిమా అసలైతే ఈ ఏడాది సంక్రాంతికి రావాల్సి ఉన్నా గ్రాఫిక్స్ వర్క్ పెండింగ్ పడటంతో సినిమా రిలీజ్ వాయిదా పడింది. ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సలార్ అయినా పూర్తి అవుతుందా అంటే అది ఇంకాస్త పెండింగ్ ఉన్నట్టు తెలుస్తుంది. సలార్ తో పాటుగా మారుతితో రాజా డీలక్స్ షూటింగ్ లో కూడా పాల్గొంటున్నాడు ప్రభాస్. ఇదే కాకుండా నాగ్ అశ్విన్ ప్రాజెక్ట్ కె కూడా లైన్ లో ఉంది. నాలుగు సినిమాలు ఒకేసారి లైన్ లో ఉంచిన ప్రభాస్ స్పీడ్ పెంచాల్సిందే అని ఫ్యాన్స్ కోరుతున్నారు. రాధే శ్యామ్ లాస్ట్ ఇయర్ వచ్చింది. ఈ ఏడాది ఆదిపురుష్ కష్టమే అనేలా ఉంది. సలార్ లేదా మారుతి సినిమా రిలీజ్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. పోనీ రెండు సినిమాలు రిలీజ్ అవుతాయా అంటే మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని అలా చేసే ఛాన్స్ లేదు. అందుకే ప్రభాస్ సినిమాల విషయంలో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రభాస్ స్పీడ్ పెంచితే తప్ప ఈ సినిమాలన్ని అనుకున్న విధంగా పూర్తి చేయడం కష్టమని భావిస్తున్నారు. అయితే ప్రభాస్ చేస్తున్న ప్రాజెక్ట్ లు అన్నీ ఒకదానికి మించి మరొకటి వస్తుంది. అలాంటిది తొందరపడితే అసలకే మోసం వచ్చే ఛాన్స్ ఉంటుంది. దాని వల్లే ప్రభాస్ తగినంత టైం తీసుకుంటున్నాడని అర్థమవుతుంది. అయితే మరీ లేట్ చేయడం వల్ల ఆ ఎఫెక్ట్ సినిమాల మీద పడుతుందని కూడా చెప్పొచ్చు. ప్రభాస్ లిస్ట్ లో ఆదిపురుష్ సలార్ రాజా డీలక్స్ ప్రాజెక్ట్ కె ఉన్నాయి. వీటితో పాటుగా సందీప్ వంగ డైరెక్షన్ లో స్పిరిట్ కూడా చేయాల్సి ఉంది. ఆ సినిమా 2024 లోనే స్టార్ట్ చేసి 2025లో పూర్తి చేసే అవకాశం ఉంది. ఇన్నాళ్లు పాన్ ఇండియా స్టార్ గా పిలిచిన ప్రభాస్ ని ప్రాజెక్ట్ కె తో పాన్ వరల్డ్ స్టార్ గా పిలుస్తారని అంటున్నారు. హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రాజెక్ట్ కె ని ప్లాన్ చేస్తున్నారు నాగ్ అశ్విన్. సినిమా బడ్జెట్ కూడా 500 కోట్ల దాకా పెడుతున్నారు కాబట్టి అందుకు తగినట్టుగానే అవుట్ పుట్ తీసుకొస్తారని చెప్పొచ్చు.

# నాని 'దసరా' చిన్నగా ఎక్కిస్తున్నారు.!



నేచురల్ స్టార్ నాని నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మీద నమ్మకం ఉంచి చాలా పెద్ద సాహసమే చేశాడని చెప్పొచ్చు. దసరా అంటూ వీరి కాంబినేషన్ లో వస్తున్న సినిమా హడావుడి మొదలైంది. మార్చి 30న రిలీజ్ ఫిక్స్ చేసిన ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక టీజర్ తో నాని ఊర మాస్ అవతార్ ఆడియన్స్ కి ఒక మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా ఉంది. దసరా తెలంగాణ బ్యాక్ డ్రాప్ తో పీరియాడికల్ మూవీగా వస్తుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో చిత్రయూనిట్ మంచి స్ట్రాటజీ ప్లే చేస్తుంది. సినిమా నుంచి ప్రతి సాంగ్.. టీజర్ ఇలా అన్నీ ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా చేస్తుంది. ఇప్పటికే ధూం ధాం సాంగ్ సూపర్ అనిపించగా లేటెస్ట్ గా వాలెంటైన్స్ డే నాడు వచ్చిన ఓరి వారి నీది కాదుర పోరి సాంగ్ కూడా జనాలకు ఎక్కేలా చేశారు. సినిమా కథకు తగినట్టుగానే మ్యూజిక్ సాంగ్స్ అన్ని పర్ఫెక్ట్ గా ఉండేలా జాగ్రత్త పడినట్టు తెలుస్తుంది. నాని దసరా సినిమా ఆయన కెరీర్ లో హైయెస్ట్ బడ్జెట్ తో వస్తుంది. తప్పకుండా సినిమా ప్రేక్షకుల అంచనాల మేరకు ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాలో నాని సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది. కీర్తీ సురేష్ పాత్రని ఇప్పటివరకు రివీల్ చేయలేదు. సినిమాలో ఆమె పాత్ర కూడా చాలా ఇంప్యాక్ట్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. అందుకే ఆ పాత్రని చాలా సీక్రెట్ గా ఉంచుతున్నారు. దసరా టీజర్ లో కూడా కీర్తి సురేష్ ని చూపించలేదు. ఇక సినిమాలో మాస్ ఆడియన్స్ కు కావాల్సిన అంశాలన్ని పుష్కలంగా ఉన్నట్టు అనిపిస్తుంది. కరెక్ట్ కథ పడితే మాత్రం దసరా మరో బ్లాక్ బస్టర్ బొమ్మగా మారే ఛాన్స్ ఉంది. సినిమా మీద భారీ నమ్మకంతో నాని కూడా లాస్ట్ ఇయర్ ఆర్.ఆర్.ఆర్ కె.జి.ఎఫ్ 2 తరహాలో ఈ ఏడాది తెలుగు పరిశ్రమ నుంచి దసరా ఉంటుందని అన్నారు. ఆ రేంజ్ అవుట్ పుట్ వచ్చింది కాబట్టే నాని అంత కాన్ ఫిడెంట్ గా చెప్పాడని తెలుస్తుంది. సినిమా పై బజ్ కూడా అదే రేంజ్ లో ఉంది కాబట్టి నాని దసరా అనుకున్న విధంగా సక్సెస్ అందుకుంటుందో లేదో చూడాలి.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com